


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 24 నవంబర్ 2024 15 పేజీలు


### గంభీరావుపేట జిల్లా పరిషత్ బాలికల పాఠశాలను

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు పెంపుకు కృషి చేయాలి
- విద్యా బోధనలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి
- విద్యాలయాల ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సూర్య ఎఫెక్ట్





మరమ్మతులు పూర్తయిన.. ప్రారంభం కాని..

జిల్లా పరిషత్ బాలికల పాఠశాల

- మరమ్మతులు పూర్తి అయినా పాఠశాలలోకి బాలికలను చేర్చుట మరిచారు...?
- 275 బాలికలకు మూత్రశాలల వసతి లేక ఇక్కట్లు..!
- బాలుర మూత్ర శాలలే బాలికలకు దిక్కు...!
- సరిపడా సిబ్బంది ఉన్నగదులు లేక రెండు సెక్షన్లు ఒకే గదిలో బోధనా....!
- విద్యార్థినిల అవస్థలు
- పట్టింపు లేని అధికారులు

సూర్య గంభీరావుపేట

2లో

**సూర్య గంభీరావుపేట**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్‌లు శనివారం అకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం రోజున మరమ్మతులు పూర్తయిన ప్రారంభం కానీ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల 275 బాలికలకు మూత్రశాలల వసతి లేక ఇక్కట్లు, బాలుర మూత్ర శాలలే బాలికలకు అనే శీర్షికన సూర్యా ప్రచురించగా ఎట్టకేలకు జిల్లా కలెక్టర్ స్పందించి బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యా ర్థుల అభ్యసనా సామర్థ్యాలు పెంపుకు కృషి చేయాలనీ ఉపాధ్యా యులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గంభీరా వుపేట మండల కేంద్రం లోని కే.జీ. టు పీ.జీ దమ్మన్నపేటలోని తెలంగాణ మోడల్ స్కూల్ & జూనియర్ కళాశాలలను (మిగతా 2లో)

### తెలంగాణలో ప్రజా

# తిరుగుబాటు రాబోతుంది

- కాంగ్రెస్ సర్కార్‌పై బీజేపీ యుద్ధం ప్రకటించబోతోంది
- మహారాష్ట్రలో పట్టిన గతే తెలంగాణలో కాంగ్రెస్‌కు పట్టబోతోంది
- మోదీ అభివృద్ధి మంత్రం పనిచేసింది
- గతం కంటే ఎక్కువ మెజారిటీతో ఆశీర్వదించారు
- సీఎం రేవంత్ ప్రచారం చేసిన స్థానాల్లో కాంగ్రెస్ ఓటమి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి** 2లో



# సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి

- రాష్ట్ర ఐటీ , పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు
- త్వరలోనే మిగిలిన రైతులకు రుణమాఫీ నిధుల జమ
- ధాన్యం కొనుగోలు పై అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, సన్నాలకు బోనస్ ఎంత పడిందో ప్రజలకు తెలియజేయాలని రాష్ట్ర ఐటీ , పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం రాత్రి మంత్రి (మిగతా 2లో)

### నకిలీ ధృవపత్రాలు సృష్టించి అక్రమంగా భూమిని

# ఆక్రమించిన వారిపై కేసు నమోదు

- ముగ్గురు అరెస్ట్, రిమాండ్... పరారీలో ఒకరు..

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నకిలీ ధృవపత్రాలు సృష్టించి అక్రమంగా భూమిని ఆక్రమిం చిన నలుగురిపై కేసు నమోదు చేశామని అందులో ముగ్గురునీ అరెస్ట్ చేశామని... ఒక్కరు పరారీలో ఉన్నారని కరీంనగర్ టూ టౌన్ పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం కరీంనగర్ ఫతేపురకు చెందిన షేక్ అబూబకర్ 1992 సంవత్సరంలో రేకుర్తి శివారులోని సర్వే నంబర్ 79/2 లో గల 8.12 (మిగతా 2లో)



### కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల

## మిని గురుకుల పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ

**సూర్య మల్లాపూర్**





సూర్య ఎఫెక్ట్

2లో

## వంటగదిని ప్రారంభించిన ఎంఈఓ

**సూర్య కోనరావుపేట**





# తెలంగాణలో ప్రజా తిరుగుబాటు రాబోతోంది

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణలో ప్రజా తిరుగుబాటు రాబోతోందని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ యుద్ధం ప్రకటించబోతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు.మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల నేపథ్యంలో కరీంనగర్ లోని మహాశక్తి ఆలయ ఆవరణలో బండి సంజయ్ మీడియాతో మాట్లా డుతూ మహారాష్ట్రలో ఎన్ని అబద్దాలు ప్రచారం చేసినా కాంగ్రెస్ కూటమిని నమ్మలేదన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభివృద్ధి మంత్రమే పనిచేసిందని, గతంలో కంటే ఎక్కువ మెజారిటీ సీట్లు బీజేపీ కూటమికి కట్టబెట్టడమే ఇందుకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ఐరన్ లెగ్ పార్టీ అని, ఆ పార్టీతో జతకట్టిన పార్టీలన్నీ మునిగిపో తున్నాయన్నారు. కాంగ్రెస్ కూటమి ముక్కలు కావడం ఖాయమన్నారు. తెలంగాణ లోనూ కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు మొదలుకాబోతున్నాయని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే అవకాశం, అవసరం బీజేపీకి లేదని చెప్పిన బండి సంజయ్.... కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆ పార్టీ ఎమ్మెల్యేలు కూల్చుకుంటారని చెప్పారు.మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ కూటమి విజయ దుందుభి మోగించింది. కాంగ్రెస్ పార్టీ ఓట్లను చీల్చేందుకు ఎన్ని కుట్రలు చేసినా జనం నమ్మలేదు. మహారాష్ట్ర ప్రజలు ఐక్యత ప్రదర్శించారు. హిందుత్వవైపు నిలబడ్డారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తెలంగాణ, కర్నాటక ప్రభుత్వాల వైఫల్యాలే మహారాష్ట్రలో కాంగ్రెస్ కూటమి ఓటమికి ప్రధాన కారణం. ఆయా రాష్ట్రాల్లో ఒక్క హామీని అమలు చేయకుండానే....అన్నీ చేసినట్లుగా కోట్లాది రూపాయల యాడ్స్ ఇచ్చి అబద్ధపు ప్రచారం చేయాలని చూసినా జనం నమ్మలేదు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు మహారాష్ట్రలో తిష్టవేసి పోలింగ్ బూత్ ల వారీగా ప్రచారం చేసినా పట్టించుకోలేదు. వాస్తవాలు గ్రహించి కాంగ్రెస్ కూటమిని చావు దెబ్బ కొట్టారు. మహారాష్ట్ర ప్రజలకు హ్యాట్సాఫ్..సీఎం రేవంత్ ప్రచారం చేసిన స్థానాల్లో కాంగ్రెస్ ఓడిపోయింది అని అన్నారు.కాంగ్రెస్ ఐరన్ లెగ్ పార్టీ. ఆ పార్టీతో జతకట్టిన పార్టీలన్నీ నిండా మునిగిపోతున్నయ్. కాంగ్రెస్ కూటమి చీలడం ఖాయం. కూలిపోవడం తథ్యం. ఎందుకంటే ఐరన్ లెగ్ పార్టీతో ఎవరూ ఉండే అవకాశం లేదు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా మహారాష్ట్రలో పట్టిన గతే పడుతుంది. ఎందుకంటే ఒక్క హామీలను అమలు చేయలేదని అన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలే. మహిళలకు తులం బంగారం, స్కూటీ, నెలనెలా రూ.2500 లు ఎప్పుడు ఇస్తారో సమాధానం చెప్పాలి. రైతులకు ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలే. లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటు చేయడం తథ్యం. ఓటు అనే ఆయుధంతో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పడం ఖాయం అని అన్నారు. తెలంగాణ ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడానికి పైసల్లేవని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ ఇక్కడ సొమ్మును తీసుకుపోయి మహారాష్ట్రలో ఖర్చు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించబోతున్నాం. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు రాబోతోంది. హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రజలు ఇప్పటికే ఎమ్మెల్యేలను నిలదీస్తున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రస్తుతం గ్రామాల్లో తిరగలేని పరిస్థితి ఏర్పడింది. ఒక్క పని కావడం లేదని ఎమ్మెల్యేలు కూడా అసంత్రుప్తితో ఉన్నారు. అందుకే ఆ పార్టీలో లుకలుకలు రాబోతున్నాయ్. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేం కూల్చబోం. మాకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆ అవకాశం కూడా ఇవ్వరు. ఆ అవసరం కూడా మాకు లేదు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలే వాళ్ల ప్రభుత్వాన్ని కూల్చేస్తారు అని అన్నారు.కులగణన పెద్ద బోగస్. కులగణన ఫారంలపై పెన్సిల్ తో రాస్తున్నారు. పెన్నుతో సంతకం తీసుకుంటున్నారు. ఎందుకంటే పెన్సిల్ తో రాస్తే... తరువాత కాంగ్రెస్ పార్టీ తనకు అనుగుణంగా మార్పు చేసుకోవాలనుకుంటోంది. అందుకే ప్రజలు సహకరించడం లేదు. చాలాచోట్ల నిలదీస్తున్నారు. నేనడుగుతున్న కేసీఆర్ సర్కార్ సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించింది కదా. ఆ రిపోర్ట్ బయటపెట్టాలి. ఆ రిపోర్ట్ లేకపోతే.. దానికైన సొమ్మంతా కేసీఆర్ నుండి రికవరీ చేయాలి. ఈవీఎంలపై ఆరోపణలు చేయడం సిగ్గు చేటు. ఈవీఎంలు మా చేతుల్లో ఉంటే జార్ఖండ్ లో బీజేపీ గెలిచేది కదా... గతంలో తెలంగాణ, కర్నాటక, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఎట్లా గెలిచింది? ఇలాంటి ఆరోపణలను జనం నమ్మరు. వాటిని పట్టించుకోవాల్సిన అవసరం కూడా లేదు అని అన్నారు.

# సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి

*(మొదటి పేజీ తరువాయి)*

శ్రీధర్ బాబు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలు పై ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, పెద్దపల్లి రైతుల జిల్లా అని , ఇక్కడ పరిస్థితులు చాలా సున్నితంగా ఉంటాయని, ఇక్కడ ఎటువంటి ఇబ్బందులు రావద్దని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో ప్రభుత్వం చేస్తున్న పని క్షేత్రస్థాయిలో రైతులను కనెక్ట్ అయ్యేలా చూడాలని మంత్రి ఆదేశించారు.సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించడంతో రైతులకు అధికంగా లాభం చేకూరుతుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాల ద్వారా ప్రతి రైతు ఎంత లబ్ధి పొందుతున్నాడు వివరాలతో గ్రామాలలో బోర్డులను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రాధాన్యతను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, 2 లక్షల రుణమాఫీ, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ పథకాల లబ్ధి పొందుతున్న రైతులతో వీడియోలు చేసి ప్రచారం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లర్లకు సంబంధం లేకుండా ట్రక్ షీట్ జనరేట్ అయ్యే విధంగా చూడాలని, రైతులకు ఎక్కడ కోతలు విధించడానికి వీలు లేదని మంత్రి తెలిపారు. జిల్లాలో 51 వేల 827 రైతులకు 372 కోట్ల 59 లక్షల రూపాయలు రుణమాఫీ పూర్తి చేశామని అన్నారు. కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రస్తుత వానాకాలం 82 శాతం మేర సన్న రకం వడ్ల పంట వస్తుందని అన్నారు. రైతులకు సన్న రకం వడ్ల బోనస్ వల్ల అధికంగా లబ్ధి చేకూరుతుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో తేమ శాతం వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి 24 గంటల వ్యవధిలో రైస్ మిల్లులకు తరలించి ఓపిఎంఎస్ వెబ్ సైట్ లలో నమోదు చేస్తున్నామని , ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు త్వరితగతిన చెల్లింపులు జరిగేలా చూస్తున్నామని అన్నారు.యూనియన్ బ్యాంకు లో 3 వేల రైతులకు సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కాలేదని, ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి ,జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్ , జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవు

## - డిఆర్డివో పిడి రఘువరన్

**సూర్య మల్లాపూర్**

ఎపివో కోసం ఎదురు చూస్తున్న కుర్చీ' అనే శీర్షికణ నేటి దినపత్రిక సూర్య' లో శనివారం ప్రచురించిన కథనానికి స్పందన లభించింది. డిఆర్డివో పిడి రఘువరన్ మండల కేంద్రంలోని ఎంపిడివొ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ చేసారు. సమగ్ర సర్వే డాక్యుమెంటరీ ఆన్లైన్ నిర్వహణ పరిశీలించి అనంతరం ఇజిఎస్ ఎపివొ సతీష్ ని విధి నిర్వహణలో సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవని మందలించారు. మళ్ళీ పునరావృతం అయితే శాఖ పరమైన చర్యలు తప్పవని ప్రజలకు అందుబాటులో వుంటూ విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

**సూర్య ఎఫెక్ట్**



# గంభీరావుపేట జిల్లా పరిషత్ బాలికల పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ...

*(మొదటి పేజీ తరువాయి)*

జిల్లా కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలు అంశాల పై ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. వారి సందేహాలు నివృత్తి చేశారు. పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. విద్యార్థుల హాజరు పై ఆరా తీశారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్ అంశాల్లో నిష్ణాతులను చేయాలని సూచించారు. అనంతరం విద్యాలయం ఆవరణలో పరిశుభ్రత పనులు పరిశీలించారు. అనంతరం కిచెన్ లోకి వెళ్లి, కూరగాయలు, పండ్లు ఇతర పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. పలు కూరగాయలు, పండ్ల నాణ్యత లను పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లోకి వెళ్ళారు. ఉపాధ్యాయురాలు పాఠాలు బోధిస్తుండగా పరిశీలించారు. ఇక్కడ మండల విద్యాధికారి సంటి గంగారం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ టీచర్లు, లెక్చరర్లు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల మిని గురుకుల పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ

**సూర్య మల్లాపూర్**

విద్యార్థులకు బోరు నీరే త్రాగు నీరు' అనే శీర్షికణ నేటి దినపత్రిక సూర్యలో శనివారం ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. మండల తహసీల్దార్ వీర్ సింగ్, విద్యాధికారి దామోదర్ రెడ్డి లు స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, మిని గురుకుల పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ చేసి నీటి శుద్దీకరణ యంత్రాలను పరిశీలించారు. సమస్యల పట్ల విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు ఫిల్టర్ లు మారుస్తూ శుద్దీకరణ నీటిని అందించాలని సూచించారు.

# వంటగదిని ప్రారంభించిన ఎంఈఓ

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలంలోని ధర్మారం ప్రభుత్వ పాఠశాలలో వంటగదిని ఎంఈవో ముర్రళి నాయక్ శనివారం ప్రారంభించారు. వంటగది పనులు పూర్తయిన బిల్లులు రాలేదని కాంట్రాక్టర్ తాళం వేయడంతో సూర్య దినపత్రికలో "బిల్లు రాలేదని స్కూలు వంటగదికి తాళం"అనే వార్తా కథనం బుధవారం ప్రచురించగా స్పందించిన ఎంఈఓ వంటగదిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ధృవపత్రాలు సృష్టించి

# అక్రమంగా భూమిని ఆక్రమించిన వారిపై కేసు నమోదు

*(మొదటి పేజీ తరువాయి)*

ఎకరాల భూమిని సాలెహ్ బి నుండి కొనుగోలు చేసానని, అట్టి భూమి ని 1996 లో వెంచర్ గా మార్చి పలువురికి విక్రయించానని బాధితుడు తెలిపాడు. అయితే అందులో గల ప్లాట్ నెంబర్ 311 గా గల 200 గజాల స్థలాన్ని 1996 లో గొర్ల లక్ష్మి కి , ఆమె ఆ స్థలాన్ని 2010 లో మేడి శెట్టి లచ్చయ్య కు , మేడిశెట్టి లచ్చయ్య అతని అవసరాల నిమిత్తం 2011 లో గుర్రం బాలనరేందేర్ కు విక్రయించాడని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపాడు. ఇదిలా ఉండగా ఇట్టి ప్లాట్ నెంబర్ 311 పక్కనే గల 312, 313 ప్లాట్లు గా గల 400 గజాల స్థలం యజమాని అయిన షేక్ అబూబకర్ ఎవరికీ విక్రయించకుండా తన పేరునే వుంచుకున్నాడని తెలిపాడు. ఇట్టి 400 గజాల స్థలాన్ని కాజేయాలనే దురుద్దేశంతో తన స్థలానికి పక్క ప్లాట్ యజమాని గా వున్న గుర్రం బాలనరేందర్ (37) , గుర్రం రాజయ్య , ఉప్పు శ్రీనివాస్ , చీటీ ఉపేందర్ రావు లు పథకం ప్రకారం రేకుర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతకం ఫోర్జరీ చేసి తప్పుడు ఇంటి నెంబర్ సృష్టించి దాని ద్వారా 2022 లో గంగాధర సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం నుండి గిఫ్ట్ డీడ్ ద్వారా రెజిస్ట్రషన్ చేయించుకున్నారని , తర్వాత సప్లిమెంట్ డీడ్ ద్వారా 312, 313 ప్లాట్లను రిజిస్ట్రర్ ఆఫీస్ నందు నమోదు చేపించి 312 ప్లాట్ ను చీటీ ఉపేందర్ రావు పేరున , 313 ప్లాట్ ను ఉప్పు శ్రీనివాస్ పేరున మోసపూరితంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని అట్టి భూమి కొరకు వస్తే చంపేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని అసలు యజమాని అయిన షేక్ అబూబకర్ కరీంనగర్ టూ టౌన్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు విచారణలో బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్న విషయాలు నిజమేనని తేలినందున నలుగురు నిందితులపై కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు 420, 467, 468, 471, 120-B, 506 రెడ్ విత్ 34 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసారు.నిందితులు కరీంనగర్ విద్యానగర్ , వెంకటేశ్వర కాలనీ రోడ్ నెంబర్ 2 కి చెందిన (A1) గుర్రం బాలనరేందర్ (37), కరీంనగర్ విద్యానగర్ కి చెందిన (A3) ఉప్పు శ్రీనివాస్ (47)కరీంనగర్ మెహర్ నగర్ కి చెందిన (A4) చీటీ ఉపేందర్ రావు (38) లు అరెస్ట్ కాబడి రిమాండ్ కాగా (A2) గుర్రం రాజయ్య పరారీలో వున్నాడు.


# దళితుల వర్గీకరణను ప్రభుత్వం విరమించుకోవాలి

## - ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

**సూర్య సిరిసిల్ల టౌన్**




రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు మాలలను చిన్నచూపు చూస్తున్నాయని, వారు ఏమన్నా మౌనం వహించామని మా ఉనికి ప్రశ్నార్థకం చేస్తామంటే ఊరుకునే ప్రసక్తి లేదని ఎలాంటి పోరాటానికైనా సిద్ధమని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం సిరిసిల్లలో మాల, మాల ఉపకులాల ఆధ్వర్యంలో ఆత్మగౌరవ సభలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా నుండి మాలలతో భారీ ర్యాలీ నిర్వహించి సభను చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. గాంధీచౌక్ మీదుగా లహరి గార్డెన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన ఆత్మగౌరవ సభకు రాగుల రాములు అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ తీర్పు ఇచ్చిన చంద్ర చూడు కుల వివక్షత చూపాడని ఆరోపించారు. మాలలను అన్ని రాజకీయ పార్టీలు చిన్నచూపు చూస్తున్నాయని, మాలల శక్తిని చూపించాల్సిన సమయం ఆసన్నమైనదని, డిసెంబర్ 1న హైదరాబాదులో తలపెట్టిన మాలల సింహ గర్జన విజయవంతం చేయాలని వివేక్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మాలలు 30 లక్షల మంది ఉన్నారని వారి హక్కుల కోసం పోరాటం చేస్తామన్నారు. ఇనాళ్ళు మనల్ని తిడుతుంటే మౌనం పాటించామని ఇకనుండి మౌనం పాటించాల్సిన అవసరం లేదని మాటకు మాట జవాబు ఇచ్చి తీరాలని అన్నారు. వివేక్ ఆస్తుల కోసమో మంత్రి పదవి కోసం మాలల వైపు ఉంటున్నారని విమర్శలు వస్తున్న తానేమి పట్టించుకోకుండా మీకోసం ఉద్యమంలోకి దిగానని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడాననీ,బీఆర్ఎస్ ప్రభుత్వంను గద్దె దించడానికే పోరాడాననీ,ప్రస్తుతం మాలల ఆత్మ గౌరవం కోసం కూడా నిలబడి కొట్లాడుతనని అన్నారు. మాలలంతా ఒక్కతాటిపైకి వచ్చి మాలల ఐక్యత కోసం,హక్కుల కోసం ముందుకు నడవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సుద్దాల దేవయ్య,రిటైర్డ్ డీఎస్పీ దామెర నర్సయ్య, రెంజర్ల రాజేష్, మాందాల భాస్కర్, కొరివి వేణుగోపాల్, గొట్టే రుక్మిణి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామికి ప్రభుత్వ విప్ ఆది ప్రత్యేక పూజలు

### - స్వాములకు అన్నదానం

**సూర్య వేములవాడ**





వేములవాడ పట్టణంలోని మొదటి బైపాస్ రోడ్‌లో సత్యం రెడ్డి చారిట బుల్ ట్రస్ట్ బిల్డింగ్‌లో అయ్యప్ప స్వామి అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు ఉచితంగా నిత్యాన్నదానం (బిక్షను) దాతల సహకారంతో చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఏర్పాటు చేశారు. అందులో భాగంగా శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అయ్యప్ప స్వాములకు భిక్షను ఏర్పాటు చేశారు. అయ్యప్ప స్వామి పూజలో పాల్గొని, స్వయంగా స్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు వేములవాడ పట్టణంలో ఉచితంగా నిత్యాన్నదానం భిక్షను ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని, సేవా కార్యక్రమాల్లో ముందున్న చారిటబుల్ ట్రస్ట్ ఏర్పా టు చేసిన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నూగురి మహేష్, కూరగాయల శ్రీశైలం, పిల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఆర్యవైశ్య మహాసభ జిల్లా కార్యవర్గం నియామకం

**సూర్య వేములవాడ:**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కొల్లూరి శ్రీనివాస్, దెబ్బేటి ప్రవీణ్, బూర్ల సందీప్‌లను నియమిస్తూ శనివారం జిల్లా అధ్యక్షులు బుస్సా దశరథం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుస్సా దశరథం మాట్లాడుతూ ఆదివారం నిర్వహించనున్న ఆర్యవైశ్య మహాసభ కార్యక్రమంలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు. ఆర్గనైజింగ్ సెక్రటరీగా తమ నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు బుస్సా దశరథంకు, సభ్యులకు కొల్లూరి శ్రీనివాస్, దెబ్బేటి ప్రవీణ్, బూర్ల సందీప్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన ఎస్ఐ శ్రీకాంత్ బాధ్యతలు స్వీకరణ

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌గా ఎల్. శ్రీకాంత్ శుక్రవారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు జూదం అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు.

## పిడిఎఫ్ బియ్యం పట్టివేత నలుగురిపై కేసు నమోదు

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం మల్కాపూర్‌లో అక్రమంగా తరలిస్తున్న పిడిఎఫ్ రైసును పట్టుకొని నలుగురుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పెట్రోలింగ్ డ్యూటీ పై మల్కాపూర్ గ్రామానికి వెళ్లగా ఏపీ 15 ఏ 2276 గల గ్లామర్ బైక్ పై ఒక సంచి వేసుకొని రాగా ఆపి చెక్ చేయాగా అందులో పిడిఎఫ్ రైస్ ఉన్నవనీ అతని పేరు తెలుసుకోగా గంట అనిల్ తెలిపాడని ప్రస్తుత నివాసం మల్కాపూర్‌లో ఉంటూ చుట్టుపక్కల గ్రామాలు తిరుగుతూ పిడిఎఫ్ బియ్యం తక్కువ ధరకు కొని పూడూర్ గ్రామానికి చెందిన కృష్ణకు అలాగే చిట్టి రెడ్డి ప్రభాకర్ రెడ్డి గ్రామం తిప్పాయపల్లి పూడూరి ప్రభాకర్ అనువారికి అమ్ముతున్నానని చెప్పగా అతని విచారించే అతని చెప్పిన ప్రకారం చెక్ చేయగా 13 క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యం నలుగురి వద్ద దొరికినవి వెంటనే అట్టి వ్యక్తులను మరియు బైకును 13 క్వింటాళ్ల పిడిఎస్ రైస్‌ను పిఎస్‌కు తీసుకువచ్చి నలుగురిపై కేస్ నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## రాజన్నకు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రత్యేక పూజలు

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామిని శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, సభ్యులు దర్శించుకున్నారు. దర్శనమనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు ఆశీర్వచనం గావించగా, ఆలయ సూపరిండెంట్ వరి నరసయ్య స్వామి వారి శేష వస్త్రాన్ని కప్పి లడ్డు ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్, వైస్ చైర్మన్ మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించి రైతాంగా నికి ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలపై అవగాహన కల్పించడమే కాక, మద్దతు ధర తదితర విషయాలపై శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని వారన్నారు. పాలకవర్గ ఏర్పాటుకు సహకరించిన ప్రభుత్వ విప్ స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు దేవేందర్, సిబ్బంది ఉన్నారు.

## ఈ మహిళ తప్పిపోయింది కనిపిస్తే సమాచారం ఇవ్వండి

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం జగ్గారావు పల్లి గ్రామానికి చెందిన దొంతర వేణి ఎల్లవ్వ శుక్రవారం తప్పిపోయినది. ఎల్లవ్వ కుమారుడు దొంతర వేణి కనకరాజు శనివారం బోయినపల్లి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. ఈ ఫోటోలోని మహిళా కనబడితే బోయినపల్లి ఎస్సై పృథ్వీధర్ గౌడ్ నెంబరుకు 8712656418 సమాచారం అందించాలని కోరుచున్నారు.

## రాజన్న సేవలో హంపి పీఠాధిపతి

### - పీఠాధిపతి ఆశీర్వాదం పొందిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని శనివారం హంపి పీఠాధిపతి శ్రీ విరూ పాక్ష విద్యారణ్య స్వామి దర్శించుకున్నారు. ముందుగా పీఠాధిపతి ఆలయంలోకి రాగానే ఆలయ అర్చకులు వేద ఉచ్చారణలతో స్వస్తి స్వాగతించారు. కళ్యాణమండపంలో స్వామి వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం పాద పూజ నిర్వహించగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఆలయ ఈఓ కె వినోద్ రెడ్డి పాదపూజ చేసి పీఠాధిపతి నుండి ఆశీర్వచనాలు తీసుకున్నారు. రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డిచే భూమి పూజ చేసినచోట పీఠాధిపతి పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కుటుంబ సమేతంగా పీఠాధిపతి ఆశీర్వాదం తీసుకున్నారు.

## నాడు తండ్రి - నేడు తల్లి మృతి

### - అనాథగా మారిన చిన్నారి

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో తల్లిదండ్రుల మృతితో 9వ తరగతి చదువుతున్న ఇస్లావత్ నవ్య శ్రీ, అనే అమ్మాయి అనాథగా మారింది. వివరాలలోకి వెళ్తే నిమ్మపల్లి గ్రామానికి చెందిన ఇస్లావత్ భాస్కర్, భారతి దంపతులకు నవ్య శ్రీ అనే కూతురు ఉంది. భాస్కర్ గత నాలుగు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా భారతి తన కూతురితో కలిసి జీవిస్తుంది ఇదే క్రమంలో అనారోగ్యానికి గురికావడంతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందింది. దీంతో తన కూతురు నవ్యశ్రీ అనాథగా మారింది. కోనరావుపేట మోడల్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న నవ్యశ్రీ, గుండెలు పగిలేలా రోదిస్తున్న తీరు చూసి గ్రామస్తులు కంటతడి పెట్టారు. నవ్యశ్రీని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మాస్టర్ ట్రెయినర్లకు శిక్షణ పూర్తి

### - అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

**సూర్య సిరిసిల్ల టౌన్**



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా సర్వే పూర్తయిన కుటుంబాల యొక్క సమాచారాన్ని కంప్యూటర్ ఆన్లైన్ సాఫ్ట్వేర్‌లో నమోదు చేసేందుకు మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ పూర్తి చేశామని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాలలో జిల్లాలోని 28 మంది మాస్టర్ ట్రైనర్లకు సర్వేలో సేకరించిన డాటా ఆన్లైన్ లో నమోదు చేసే విధానంపై శనివారం అదనపు కలెక్టర్, జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ప్రతి మండలానికి ఇద్దరు, మున్సిపాలిటీకి నలుగురు చొప్పున మొత్తం 28 మంది మాస్టర్ ట్రెయినీలకు రాజన్న సిరిసిల్ల కేంద్రంలో శిక్షణ పూర్తి చేశామని వివరించా రు. అనంతరం మాస్టర్ ట్రైనర్లు మండల కేంద్రాలు, జిల్లాలోని ఆయా మున్సిపాలిటీల్లో ఎంపిక చేసిన 480 మంది ఆపరేటర్లకు సర్వేలో భాగంగా సేకరించిన



అంశాల డాటా ఎంట్రీపై శిక్షణ ఇచ్చామని అన్నారు. శిక్షణ పొందిన ఆపరేటర్లు డాటా ఎంట్రీ శనివారం నుంచి జిల్లాలో ప్రారంభించారని తెలిపారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ పర్యటనలో ఉద్రిక్తత

### - గో బ్యాక్ బండి అంటూ అడ్డుకున్న కాంగ్రెస్ నేతలు

**సూర్య వేములవాడ**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వేములవాడ అర్బన్ మండలం సంకపల్లి గ్రామంలో శనివారం పర్యటించగా ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. సిసి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న బండి సంజయ్‌ను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రగుడు పరశురాములు, కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారు. బండి సంజయ్ కార్యక్రమంలో జై కాంగ్రెస్ గో బ్యాక్ బండి సంజయ్ అంటూ నినాదాలు చేశారు. వెంటనే అప్రమత్తమైన బండి సంజయ్ భద్రత సిబ్బంది పోలీస్ బలగాలు కాంగ్రెస్ నాయకులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com




# ధర్మపురిలో గల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను

## - ఇండిపెండెంట్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

**సూర్య ధర్మపురి**

ధర్మపురి గల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఇండిపెండెంట్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. శనివారం పట్టభద్రుల ఓటర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా ధర్మపురి విచ్చేసి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శనం చేసుకుని ఆశీర్వాదం తీసుకున్న ఇండిపెండెంట్ పట ్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అనంతరం జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వరద గట్టు నిర్మాణం పనులు చేపట్టాలని కోరడం జరిగింది. వర్షాకాలంలో వరదలు రావడంతో చాలావరకు ఇల్లు వరదల్లో చిక్కుకొని తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని దానికి శాశ్వత పరిష్కారంగా వరద గట్టు నిర్మాణం చేపట్టాలని కోరారు.



తెలంగాణలోనే ఇంత పెద్ద చరిత్ర కలిగిన పుణ్యక్షేత్రమైన ఇక్కడ ఒక డిగ్రీ కళాశాల అనేది లేకపోవడం చాలా దురదృష్టకరం అని అన్నారు. వెంటనే కళాశాల మంజూరుకై నా వంతు కృషి చేస్తానని చెప్పారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు పట్టించుకోకుండా వదిలేసిన రోళ్ల వాగు రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టేలా కృషి చేస్తానని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ధర్మపురికి సంబంధించిన మురికి నీరు మొత్తం గోదావరి నదిలోకి మళ్లించినందున భవిష్యత్తులో మరో హుస్సేన్ సాగర్ లాగా తయారయ్యే అవకాశం ఉన్నందున అందులోకి వచ్చే మురుగునీరు ఫిల్టర్ చేసి వదిలేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా గౌరవ అధ్యక్షులు సంగనబట్ల రామ క్రిష్టయ్య, జగిత్యాల జిల్లా ట్రస్మా గౌరవ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, ధర్మపురి ట్రస్మా మండల అధ్యక్షులు జాజాల రవీందర్, కార్యదర్శి గడ్డం వేణుగోపాల్, చిలువేలు శ్యాంసుందర్, చల్ల శ్రీనివాస్, అరికిల సతీష్, నక్కరాజు గుర్రం ఆనందరెడ్డి చొప్పదండి ట్రస్మా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే

## - జగిత్యాల ఆర్డీవో మధుసూదన్

**సూర్య జగిత్యాల**

వయోవృద్ధులైన కన్న తల్లి,దండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదేనని విస్మరిస్తే శిక్షార్హులేనని ,జైలు శిక్ష, జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని జగిత్యాల ఆర్డీవో, వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ పి.మధుసూదన్ హెచ్చరించారు. శనివారం ఆర్డీవో ఛాంబర్లో వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం సెక్షన్ 2(బీ),సెక్షన్ 4(1),సెక్షన్ 24 కింద నమోదు అయిన కేసుల్లో కొడుకులు, కోడళ్ళు, కూతుర్లు, మనుమలు ఆర్డీవో ట్రిబ్యునల్ కోర్టు ముందు విచారణకు హాజరయ్యారు. విచారణల్లో మల్యాల మండలం రామన్నపేట గ్రామానికి చెందిన పంజాల దుంపేటి, జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామానికి చెందిన బోధనపు లక్ష్మీరాజు, సారంగపూర్ మండలం సారంగాపూర్ గ్రామానికి



చెందిన ఆశిరెడ్డి సుగుణమ్మ, మల్యాల మండలం మల్యాల గ్రామానికి అరికొప్పుల శంకరమ్మల ఫిర్యాదులపై వారి కొడుకులను, కూతుర్లను, మనుమలను ఆర్డీవో విచారించారు. తమ కుమారుల నుంచి పోషణ, వైద్య ఖర్చులు, ఆస్తులు తిరిగి ఇప్పించాలనే కేసుల్లో ఆ వృద్ధుల తరపున సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తన వాదనలు ఆర్డీవోకు వినిపించారు. కొడుకులు, కోడళ్ళకు, మనుమలకు ఆర్డీవో కౌన్సెలింగ్ చేశారు. అనంతరం ఆర్డీవో ఫిర్యాదుదారుల, కొడుకుల, కోడళ్ల, కూతుర్ల, మనుమల వాంగ్మూలంలను విని సాక్ష్యాధారాలను పరిశీలించారు. అనంతరం సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తు వేధింపులకు గురిచేస్తున్న వారికి,నోటీసులు ఇచ్చినా హాజరు కాని వారికి, తీర్పులు పాటించని వారికి 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధించే వీలుందని కొడుకులను, కోడళ్లను, కూతుర్లను, మనుమలను హెచ్చరిస్తూ తల్లిదండ్రుల పోషణకు, సంరక్షణకు ఆర్డీవో ఆదేశించారు. ఈ విచారణలో ఆర్డీవో కార్యాలయ ఏవో తఫజుల్ హుస్సేన్, సీనియర్ సిటీజేన్స్ జిల్లా కమిటీ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, కౌన్సెలింగ్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం, వెల్ముల ప్రకాష్ రావు, సీనియర్ సహాయకులు పద్మజ, ఎఫ్.ఆర్.ఓ.కొండయ్య తదితరులున్నారు.

# ప్రజలకు పూర్తి స్థాయిలో వైద్యం అందించాలి

## - జిల్లా వైద్య అధికారి కె.ప్రమోద్ కుమార్

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని కొడిమ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీ, ల్యాబ్ డెలివరీ రూమ్, ఐఎల్ఆర్ లను పరిశీలించారు. రికార్డు, రిజిస్టర్ లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండే విధంగ చూసుకోవాలని, ప్రజలకు కావలసిన వైద్య పరీక్షలు పూర్తి స్థాయిలో చేయాలని, లేబర్ రూమ్ పరిశుభ్రంగా ఉండాలని, వ్యాక్సిన్ టెంపరేచర్ మెయింటైన్ అయ్యేలా చూడాలని తెలిపారు. కొడిమ్యాల ఆరోగ్య ఉప కేంద్రాన్ని



పరిశీలించి చిన్నపిల్లలకు ఇచ్చే టీకాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఏఎన్ఎంలు, ఆశాలు సమయపాలన పాటించాలని చెప్పారు. రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించి నుండి నాచుపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. నాచుపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఎంక్వాస్ (N Q A S)కు ఎంపికైన సందర్భంగా ఆరోగ్య సిబ్బంది కలిసికట్టుగా పనిచేసి విజయం సాధించాలని, రికార్డులు, రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. చిన్నపిల్లల టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. చిన్నపిల్లలకు టీకాలను జాగ్రత్తగా వేయాలని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని టీకాలు వేసుకున్న వారి వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, మండల వైద్యాధికారిణి ఈ పరమేశ్వరి, డిపిఓ ఎన్సీడీ రవీందర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజశేఖర్, సూపర్వైజర్ వెంకట నరసమ్మ, ఫార్మసిస్టు శ్రీలత, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# స్మశానంలో విద్యుత్ మోటారు చోరీ

**సూర్య బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని ఒడ్డెర కులస్థుల స్మశాన వాటికలో విద్యుత్ మోటారును శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. స్మశానంలో అంత్యక్రియల అనంతరం స్నానం చేయడానికి



స్మశానంలోని భావికి ఈ మోటారు అమర్చి ఉండగా ప్రస్తుతం విద్యుత్ మోటారును దొంగలు ఎత్తుకెళ్లడంతో అంత్యక్రియల తర్వాత స్నానం చేయలేని పరిస్థితి నెలకొంది. కాగా గత కొద్ది రోజుల క్రితం కూడా ఇక్కడ విద్యుత్ మోటారు దొంగతనం జరగడం గమనార్హం.

# ఐకేపీ కార్యక్రమాలు వేగవంతం చేయాలి

## - ఫైనాన్స్ డిపిఎం విజయ భారతి

**సూర్య జగిత్యాల**



సెర్ప్ ఐకేపీ ద్వారా అమలు చేసే అన్ని రకాల కార్యక్రమాలు వేగవంతం చేయాలని జిల్లా ఫైనాన్స్ డిపియం విజయ భారతి అన్నారు. శనివారం జగిత్యాల మండలం ఐకేపీ కార్యాలయంలో మండల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ లింకేజీ, మహిళా శక్తి కార్యక్రమాలు, సంఘాలలో లేని సభ్యులను సంఘాల్లో చేర్పించడం,ఎంటర్ ప్రయిజేష్, లకపతి దీదీ, లోకోస్ యాప్ ఎంట్రీ తదితర అంశాలపై సిబ్బంది ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. గ్రామ సంఘాలు, స్వశక్తి సంఘాల పుస్తకాల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలని అన్నారు. ఏపియం వి.గంగాధర్, సిసిలు పి.గంగారాం, బి.మరియా, బి.రవీందర్, పి.విద్యాసాగర్, బి.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న దేవాదాయశాఖ ఇంచార్జి చీఫ్ ఇంజినీర్

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని శనివారం దేవాదాయ శాఖ ఇంచార్జి చీఫ్ ఇంజినీర్ కనకరత్నం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు వారికి ఆలయ అధికారులు అర్చకులు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ అంజయ్య సూపరింటెండెంట్ హర హరినాథ్ సునీల్ కుమార్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఆర్డిఓ

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలంలోని కొనుగోలు కేంద్రాలను శనివారం ఆర్డిఓ శ్రీనివాస్ పరిశీలించారు. అమ్మక పేట, ఇబ్రహీంపట్నం, పకీర్ కొండాపూర్, మూలా రాంపూర్, ఎర్రదండి సెంటర్లను పరిశీలించి తొందరగా కొనుగోలు చేయాలని ట్రాక్ షీట డేటా ఎంట్రీ వెంట వెంటనే చేసి రైతులకు డబ్బులు ఇప్పించాలని అన్నారు. అలాగే ఓటర్ల ప్రత్యేక సవరణలో అమ్మక పేట, ఇబ్రహీంపట్నం, తిమ్మాపూర్, పకీరు కొండాపూర్ గ్రామాలలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రసాద్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదులో చేరుతున్న యువకులు

**సూర్య - కథలాపూర్**



బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎక్కువశాతం యువకులు చేరుతున్నారని బి జె వై ఎం జిల్లా ఉపాధ్యక్షుడు మల్యాల మారుతి పేర్కొన్నారు. మండలంలోని ఊటుపల్లి గ్రామంలో శని వారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఇంటింటికీ వెళ్ళి చేపట్టామని, పార్టీలో అధికంగా యువకులు సభ్యత్వం తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నరేష్, గంగాధర్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్‌కు ఘన సన్మానం

**సూర్య మేడిపల్లి**



మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్‌గా మాదం వినోద్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ గా మిట్టపెల్లి రాజిరెడ్డిలను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం రోజు ఉత్తర్వులు జారిచేసింది. వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం రోజు నూతనంగా నియమితులైన మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ మాదం వినోద్ కుమార్,వైస్ ప్రెసిడెంట్ మిట్టపెల్లి రాజిరెడ్డి లను,పాలకవర్గ సభ్యులు అయిత మోహన్,ముస్కెం జలంధర్,పల్లి భీమయ్య,బలగం రాజేష్, దాసరి గణేష్,మాలోతూ హన్మంతు నాయక్,మహమ్మద్ మోబిన్ పాషా, మామిడి రమ,యేలేటి మహేష్,సురకంటి రాజిరెడ్డిలకు, మేడిపల్లి, భీమరం నాయకులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన అంశాల్లో తగ్గేదేలే!

## - మెడికల్ హబ్ గా రామగుండం - నగరంలో అధునాతన హంగులతో షాపింగ్ కాంప్లెక్స్‌లు
## - నా పై భరోసా ఉంచి అభివృద్ధికి సహకరించండి - రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన అంశాల్లో ఒక్క అంశంలో కూడా తేడా రాకుండా, ఎక్కడా తగ్గకుండా ఎవరినీ అగౌరవ పరచకుండా గౌరవంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని, అభివృద్ధి, సంక్షేమం అంశాల్లో తగ్గేదే లేదని స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తేల్చి చెప్పారు. ఈ మేరకు శనివారం ఇక్కడి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కాలం కావస్తుందని, ఈ ఏడాదిలో అభివృద్ధి, సంక్షేమ విషయంలో ఒక ప్రణాళిక బద్ధంగా ఏలా ముందుకు వెళ్లాలి అనే అంశాలపై క్షుణ్ణంగా పరిశోధనలు జరిపేందుకు కొంత సమయం పట్టిందని, ఆ తర్వాత పార్లమెంటు ఎన్నికల కోసం కొంత సమయం వృధా అయినప్పటికీ అతి కొద్ది సమయంలోనే తాము సాధించుకోవాలనుకున్న అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని వివరించారు. రామగుండం నియోజకవర్గం లోని ప్రభుత్వ రంగ సంస్థలను అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని, ఇప్పటికే నగరంలో వందల కోట్ల రూపాయలకు సంబంధించిన అభివృద్ధి పనులు ప్రారంభం కావడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా అంతర్గాం, పాలకుర్తి మండలాలకు ఈ ఏడాది కాలంలో దాదాపు రూ. 6 కోట్ల నిధులు తీసుకురావడం జరిగిందని, బండలవాగు ప్రాజెక్ట్ కు సంబంధించిన పనులు రెండు మూడు నెలల్లో పూర్తికానున్నట్లు చెప్పారు. రూ. 22 కోట్ల ఆర్అండ్ఆర్ ప్యాకేజీకు సంబంధించిన అంశం కూడా త్వరలోనే పరిష్కారం



అవుతుందని, పాలకుర్తి లిఫ్ట్ కూడా పూర్తవుతుందని భరోసా ఇచ్చారు. గోదావరిఖని పట్టణంలోని సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రభుత్వ వైద్య కళాశాల, జనరల్ హాస్పిటల్ అభివృద్ధి కోసం రూ. 140 కోట్ల నిధులు తీసుకురావడం జరిగిందని, త్వరలోనే రామగుండం మెడికల్ హబ్ గా మారబోతుందని చెప్పారు. ఇప్పటికే నర్సింగ్ కళాశాలకు అధికారిక జీవో వెలువడిందని, పీజీ కోర్సు, డెంటల్ కళాశాల కూడా ఇక్కడ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చెప్పుకొచ్చారు. రాజీవ్ రహదారికి సంబంధించిన సర్వీస్ రోడ్డు అంశంలో గతంలో ఉన్న పాలకులు ఎవరు కూడా పూర్తిస్థాయిలో స్పందించలేదని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి సర్వీస్ రోడ్లకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సాధించడమే కాకుండా, రోడ్లకు అడ్డంగా ఉన్న అతిపెద్ద స్తంభాలను తొలగించేందుకు రూ. 10 కోట్ల నుంచి రూ. 16 కోట్ల వరకు ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు. సింగరేణికి సంబంధించిన డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ (డి.ఎం.ఎఫ్.టి) నిధుల్లో రామగుండం ప్రాంతానికి రావలసిన వాటా విషయంలో ఎక్కడా కూడా తగ్గకుండా పూర్తి డబ్బులను రామగుండంలో ఖర్చు చేసేందుకు ప్రయత్నం చేయడం జరుగుతుందని, గత పదేళ్లలో రామగుండం నియోజకవర్గానికి రూ. 700 కోట్ల డి.ఎం.ఎఫ్.టీ నిధులు రావాల్సి ఉండగా ఎన్ని నిధులు వచ్చాయో అందరికీ తెలుసునని అన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు శక్తివంచన లేకుండా పనిచేయడం జరుగుతుందని, ఎవరు ఎన్ని ఆరోపణలు చేసినా తాను పట్టించుకోనని, ప్రజల సంక్షేమం, అభివృద్ధే తన లక్ష్యమని రాజ్ ఠాగూర్ స్పష్టం చేశారు. కూల్చివేతలు అంటూ కొంతమంది పనిగట్టుకుని ఆరోపణలు చేస్తున్నారని, తాము ఇప్పటివరకు ఏ పేదవాడి గుడిసెను కూల్చలేదని, గాంధీ మార్కెట్ కు సంబంధించిన అంశంలో అక్కడ ఉన్న దుకాణాలు తాత్కాలికంగా మాత్రమే ఏర్పాటు చేసుకునేందుకు గత పాలకులు అనుమతి ఇవ్వడం జరిగిందని, ఆ మార్కెట్ ను తొలగించడం ద్వారా ఎవరు రోడ్డున పడలేదనే వాస్తవ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ఇక ఓల్డ్ అశోక్ థియేటర్‌కు సంబంధించిన అంశంలో అది ప్రజల ఆస్తి అని, 30 ఏళ్లకు మాత్రమే వాళ్ళకు ఎంటర్టైన్మెంట్ కోసం లీజుకు ఇవ్వడం జరిగిందని, సింగరేణికి సంబంధించిన స్థలాన్ని వారు శుభ్రం చేయడంలో అభ్యంతరం ఏమిటో అర్థం కావడం లేదని అన్నారు. రామగుండం నగరంలో అధునాతన హంగులతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలు జరుగుతాయని ఇందులో ఎవ్వరికీ ఎటువంటి అనుమానాలు, అపోహలు అవసరం లేదని, ప్రజలు తనపై నమ్మకం ఉంచి అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, మారెల్లి రాజిరెడ్డి, పాతపల్లి ఎల్లయ్య, దీటి బాలరాజు తదితరులతో పాటు పలువురు కార్పొరేటర్‌లు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే ప్రగతి ప్రజాపాలన విజయోత్సవాలు

**సూర్య మంథని రూరల్**



మంథని మండలం లోని ఎగ్లాస్ పూర్ గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీ లు,ప్రజా సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల పైన విజయోత్సవ వారోత్సవాల్లో భాగంగా తెలంగాణ సాంస్కృ తిక సారథి కళాకారులచే ప్రగతి,ప్రజా పాలన ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు పాటలు,మాటల రూపంలో శనివారం కళా ప్రదర్శన నిర్వహించారు. మొదటి రోజు చాలా ఉత్సాహంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు పాటల,మాటల రూపంలో కళా ప్రదర్శనల ద్వారా ప్రచార వాహనములో కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలు ఈనెల 19 నుండి డిసెంబర్ 7 వరకు ప్రతిరోజు రోజుకు మూడు గ్రామాల చొప్పున సాంస్కృతిక సారథి కళాకారులు జిల్లా వ్యాప్తంగా కళా ప్రదర్శనలు ఇవ్వనున్నారు.ఈ యొక్క కార్యక్రమంలో సాంస్కృతిక సారథి కళాకారులు దయా నర్సింగ్, ఈదునూరి పద్మ, కోంర్డ వెంకన్న గౌడ్, జనగామ రాజనర్సు, సానగొండ రవీందర్, జిన్నా రమ, దీకొండ శ్రావణ్, మంథని స్పందన, జెన్నీ శ్వేత, ఉప్పు స్పందన కళాకారుల బృందం పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## పట్టా రద్దు చేసిన భూమికి హద్దులు ఏర్పాటు చేసిన అధికారులు

**- ప్రభుత్వ భూములను కాపాడాలని డిమాండ్ చేస్తున్న మండల ప్రజలు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ల గ్రామంలో 805/3 సర్వే నంబర్ లో ఆ గ్రామానికి చెందిన కుమార్ ఆధీనంలో ఉన్న నాలుగు ఎకరాల 20 గుంటల భూమి పట్టా రద్దు చేసిన అధికారులు శనివారం హద్దులు ఏర్పా టు చేసినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. 805/3 సర్వే నంబర్‌లో గతంలో కాల్వ శ్రీరాంపూర్‌లో పనిచేసిన ఓ తహసిల్దార్ కుమార్ అనే అతనికి నాలుగెకరాల 20 గుంటల భూమిని అక్రమంగా పట్టాచేశాడని గ్రా మానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ దాసరి రమేష్ గత ఫిబ్రవరిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో దీంతో సంబంధిత రెవెన్యూ అధికారులు సర్వే చేసి పట్ట రద్దుచేసి రికార్డుల నుంచి తొలగించి శనివారం కలెక్టర్, శ్రీరాంపూర్ తాహసిల్దార్ ఆదేశాల మేరకు శనివారం గ్రామస్తుల సమక్షంలో హద్దులు ఏర్పాటు చేసినట్లు ఆర్ ఐ ఎండి అజీమ్ తెలిపారు. ఇదిలా ఉండగా పందిళ్ళ రెవెన్యూ శివారుతో, మండలంలోని ఆయా గ్రామాల్లో వందలాది ఎకరాలు ప్రభుత్వ భూమిని కొందరు అక్రమ దారులు పట్టా చేసుకున్నారని, అధికారులు సర్వే చేసి, అక్రమ పట్టాలను రద్దుచేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు కోరుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు అన్యక్రాంతమైన ప్రభుత్వ భూములపై దృష్టి సారించి ప్రత్యేక చట్టం తీసుకువచ్చి ప్రభుత్వ భూములను కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## కమాన్ పూర్ మండలంలో 8306 దరఖాస్తులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ చురుకుగా కొనసాగుతోంది.మండలంలో గుండారం, జూలపల్లి, కమాన్ పూర్, పెంచికలపేట్, గొల్లపల్లి, నాగారం,రొంపికుంట,సిద్దిపల్లె,పేరపల్లి గ్రామాలలో ఎన్యుమరేటర్లు ఇంటింటికి తిరుగుతూ వివరాలు సేకరించారు. ప్రస్తుతం వాటిని కంప్యూటర్లలో ఆపరేటర్లు డాటా ఎంట్రీ చేసే పనిలో నిమగ్నమయ్యారు. శనివారం తహసీల్దార్ ముస్త్యాల వాసంతి, ఇన్చార్జి ఎంపీడీవో కాటం భాస్కర్ ఎంట్రీని పరిశీలించారు. మొత్తం 8306 దరఖాస్తుల రాగా శుక్రవారం నుండే దరఖాస్తుల ఎంట్రీ ప్రారంభమైంది.త్వరితగతిన ఎంట్రీ పూర్తి చేయాలని పై అధికారులు సూచించారు. శనివారం సాయంత్రం వరకు కమాన్‌పూర్ మండలంలో 239 డాటా ఏంటి అయినట్లు సమాచారం.

## విశ్వహిందూ పరిషత్ మంథని అధ్యక్షునికి సన్మానం

**సూర్య మంథని**



విశ్వహిందూ పరిషత్ మంథని అధ్యక్షులు, జైశ్రీరామ్ మంథని అధ్యక్షులు కొత్త శ్రీని వాస్ దంపతులను జయశంకర్ సార్వత్రిక కళా సమితి నిర్వాహకులు ఘనంగా శాలవతో సన్మానించి సత్కరించారు. మంథని నియోజకవర్గం కాటారం మండలం ముప్పారం గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ లలితాంబ దేవాలయంలో గాయక సమూహం ఆధ్వర్యంలో స్వరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కొత్త శ్రీనివాస్ గుప్త దంపతులను జయశంకర్ సార్వత్రిక కళా సమితి అధ్యక్షులు గడ్డం లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ భక్తి కార్యక్రమాల వల్ల సమాజం సన్మార్గంలో వెళ్తుందని సూచించారు. మంథనిలో ఇంటింటికి వాసవి మాత, ఇంటింటికి భవద్గీత కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.

## ఎయిర్టెల్ ఎక్స్ స్ట్రీమ్ ఫైబర్ నెట్వర్క్‌ను ప్రారంభించిన మంత్రి

**- రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఫైబర్ ఎయిర్టెల్ నెట్ ద్వారా వినియోగ దారులకు నాణ్యమైన సేవలు అందించాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం రాత్రి పెద్దపల్లి పట్టణంలో ఎయిర్టెల్ ఎక్స్ స్ట్రీమ్ ఫైబర్ నెట్వర్క్ ను మంత్రి శ్రీధర్ బాబు ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు గ్రామ గ్రామాన ఫైబర్ నెట్వర్క్ సేవలందించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఇంటిలో నెట్ ద్వారా వివిధ కార్యక్రమాలు మరియు ఆన్లైన్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోం దని స్పష్టం చేశారు. వినియోదారులకు ఎక్కువ సేవలు అందించి తక్కువ ధరకు కనెక్షన్లు ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఫైబర్ నెట్ నిర్వాహకులు పిల్లి శేఖర్ మాట్లాడుతూ వినియోగదారులకు తక్కువ ధరలో అనగా 2500 రూటర్ తోపాటు కనెక్షన్ ఇవ్వడం జరు గుతుందని పేర్కొన్నారు. హై స్పీడ్ లో ఈ నెట్వర్క్ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అట్లూరి లక్ష్మణ్ కుమార్‌తో పాటు ఫణిందర్, వెంకటేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి & షాది ముబారక్ చెక్కుల పంపిణీ

**సూర్య 8 ఇంక్లైన్ కాలనీ**



శనివారం ఉదయం స్థానిక గాంధీనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజనుకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి & షాదీ ముబారక్ చెక్కులను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, 8వ కాలనీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండేటి రాజేష్, 18వ డివిజన్ అధ్యక్షులు మార్క రాజు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ఎండగడుదాం

**- ఈ నెల 26 న జరిగే నిరసన ప్రదర్శనలను జయప్రదం చేయండి**
**- ఐ.ఎఫ్.టీ.యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. అశోక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**




నరేంద్ర మోడీ సర్కార్, కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 26న దేశవ్యాప్తంగా జరిగే నిరసన ప్రదర్శనల్లో భాగంగా పెద్దపల్లిలో జరిగే నిరసన ప్రదర్శనలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ ఐ ఎఫ్ టీ యు ఆధ్వర్యంలో 8వ కాలనీ యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఐ ఎఫ్ టీ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి అశోక్ కోరారు. నరేంద్ర మోడీ 10 సంవత్సరాల పరిపాలన ఎన్నికల వాగ్దానాలు విస్మరించి, అన్నదాత రైతన్నకు, సంపద సృష్టికర్త కార్మిక వర్గానికి మరణ శాసనం లిఖించాడని అన్నారు. ఉపాధి భద్రత అంటూ ప్రగల్భాలు పలికి దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలని బహిరంగంగా అమ్మేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. బడా పారిశ్రామికవేత్తల ముసుగులో ప్రజా సంపదను కొల్లగొడుతున్న వారికి మోడీ అండగా నిలుస్తున్నారని, ఈ తొమ్మిది సంవత్సరాల్లో బిజెపి 13 లక్షల 86 వేల రూపాయలు పారిశ్రామికవేత్తలకు రుణమాఫీ ప్రకటించి, కార్మికుల కనీస వేతనం అమలు చేయకపోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు. దేశ సంపద లో 40 శాతం సంపద ఒక్క శాతం మంది చేతిలో కేంద్రీకృతమై ఉందని ఆయన తెలిపారు. ప్రజలపై పన్నుల భారం, కార్పొరేట్లకు భారీ నజరాణాలు ప్రకటించి, కార్మిక, కర్షకులకు కన్నీళ్లు మిగిల్చిన మోడీని చరిత్ర క్షమించదని అన్నారు, ప్రపంచంలోని 191 దేశాల జాబితాలో భారత దేశ పరిస్థితి ఆకలిలో107, పర్యావరణంలో 180 స్థానంలో ఉండ డానికి మోడీ ప్రజా వ్యతిరేక విధానాలే కారణమని అభిప్రాయం వ్యక్తం చేశా రు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను, వ్యవసాయ వ్యతిరేక మూడు నల్ల చట్టాలను మోడీ సర్కార్ వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు, సంక్షేమ పథకాలకు నిధుల కోత విధిస్తూ, ప్రజల్ని సమస్యల సుడిగుండంలో నెట్టివేస్తూ, మత భావోద్వేగాలను రెచ్చగొడుతున్నారని, కార్మిక వర్గం ఐక్యంగా మోడీ కుట్రలను ఓడించాలని, 2024 నవంబర్ 26 న జరిగే దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో రైతు-కూలీలు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఐ ఎఫ్ టీ యు నాయకులు డీ బుచ్చమ్మ, శారద, బండ పద్మ, ములకల లింగయ్య, పిడుగురాళ్ల లింగయ్య, మేరీ, గుడిసెల స్వామి, ఈ ప్రకాష్, వి రాజనర్స్, రజిత, లక్ష్మి, కే నారాయణ, వి ఈశ్వరమ్మ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు పోటీ తత్వం, మానసిక ఉల్లసానికి తోడ్పడతాయి

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో నవంబర్ 23 మరియు 24 తేదీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను సుతారి తిరుపతిరెడ్డి నిర్వహించారు.ఈ పోటీలకు 27 జట్లు తలపడ్డాయి.ఈ పోటీలను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ యువత క్రీడలు ఆడడం వల్ల శారీరకంగా దృఢంగా ఉంటారని,మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, క్రీడలు ఆడటం వల్ల స్నేహభావాన్ని పెంపొందిస్తుందని అన్నారు. వాలీబాల్ ఆర్గనైజర్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ



యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా ఆటలు ఆడటం వల్ల భవిష్యత్తులో అనేక ఉపయోగాలు ఉండే అవకాశం ఉంటుందని, అలాగే స్నేహ భావాన్ని కూడా పెంపొందించుకునే అవకాశం ఉంటుందని క్రీడలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తిరుపతిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి,ఎంపీటీసీ మోర విజయలక్ష్మి వెంకటేష్, ఫాక్స్ చైర్మన్ రాజలింగం యాదవ్, మండల కోఆప్షన్ మెంబర్ ఎంఎం ముఖీద్, జగిత్యాల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, ఉమ్మడి వాలీబాల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వేల్పుల ప్రవీణ్, జాన గోపి, అంగడి పరమేశ్వర్, గొడ్డన్న రాజగోపాల్, మాల్యాపు మురళి, పచ్చుడాల శివ వేముల సతీష్,బర్ల లవన్, మోహిద్,సింగిడి సురేష్, లోకిని రాజేందర్, బత్తుల దేవి, బోగ నరసయ్య, ఇంగ్లీష్ రమేష్,అల్లీపూర్ ఉన్నత పాఠశాల పిడి కృష్ణ ప్రసాద్,పిడీలు లక్ష్మి రాం నాయక్, విశ్వ ప్రసాద్, లక్ష్మణ్, ప్రతాప్,శ్యాంసుందర్, అరుణ్, అజయ్, రాము,అనుప్ రెడ్డి క్రీడాకారులు గ్రామస్తులు యువత అధిక సంఖ్యలో పాల్గొన్ననారు.

## విద్యార్థులు విద్యతో పాటు సంస్కారం నేర్చుకోవాలి

**సూర్య-కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్లో శనివారం విద్యార్థులకు హిందూ ధర్మం పట్ల దేశ ధర్మం పట్ల ఎలాంటి భూమిక వహించాలో విద్యార్థిని విద్యార్థులకు వేముల సంతోష్ (హిందూత్వవాహిని ప్రాంత సంప్రదాయ టోలి సభ్యులు)దిశా నిర్దేశం చేయడం జరిగింది. భవిష్యత్తులో యువకులు సమాజంలో దేశ ధర్మం కోసం పోరాడే విధంగా ఎందరో మహనీయుల చరిత్రను విద్యార్థులకు చెప్పడం జరిగింది. అమ్మాయిలు అబ్బాయిలు విద్యతో పాటు సంస్కారం నేర్చుకుంటూ మన శ్రీ సరస్వతి శిశుమందిర్ విద్యార్థిని విద్యార్థులు బయట ప్రపంచంలో ఎక్కడ చెడు మార్గంలో ప్రయాణించిన వారికి మంచి దిశా నిర్దేశం కలిగేలా సంస్కృతి సాంప్రదాయాలు చెప్పవలసిన బాధ్యత మీ పైన ఉందని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపు వెంకటేష్, కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్, ప్రబంధకారిని కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## కుక్కలను ఎనిమల్స్ కేంద్రానికి తరలింపు

**సూర్య-కోరుట్ల**



గతకొన్ని రోజులుగా వార్డులో కుక్కల బెడదతో వార్డు ప్రజలు భయభ్రాంతులకు గురిఅవడమే కాకుండా ఇబ్బంది పడుతున్నారు అని మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి కి మున్సిపల్ కౌన్సిలర్ పెండెం గణేష్ తెలియజేయడంతో వెంటనే స్పందించి శనివారం కుక్కలని ససా0త్ర స్వచ్ఛంద సంస్థ వారిచే జగిత్యాలలోని అనిమల్ కేంద్రానికి తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ పెండెం గణేష్, సానిటేషన్ ఇన్స్పెక్టర్ అశోక్, జవాన్ రాజు కుమార్ తదితరులు పాల్గోన్నారు.

## నూతన సబ్ స్టేషన్ కోసం స్థల పరిశీలన

**సూర్య-కథలాపూర్**



మండలంలోని సిరికొండలో శనివారం నూతన సబ్ స్టేషన్ నిర్మాణం కోసం విద్యుత్ అధికారులు స్థలాన్ని పరిశీలించారు. గ్రామానికీ నూతనంగా విద్యుత్ సబ్ స్టేషన్ ను మంజూరు చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను గ్రామస్తులు కోరగా వెంటనే స్పందించి విద్యుత్ ఉన్నతాధికారులతో మాట్లాడి మంజూరు చేయించారు. టి జి ఎన్ పి డి సి ఎల్ అధికారులు సిరికొండలో సబ్ స్టేషన్ నిర్మించాల్సిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అడిగిన వెంటనే సబ్ స్టేషన్ మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్‌కు రైతులు,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు గోపికృష్ణ డి ఈ కన్స్ట్రక్షన్, రాజ బ్రహ్మచారి ఎ డి ఈ కన్స్ట్రక్షన్, రఘుపతి ఎ డి ఈ ఆపరేషన్ కోరుట్ల రూరల్, మునిధర్ రెడ్డి ఎఈ కన్స్ట్రక్షన్, దివాకర్ రావు ఎఈ ఆపరేషన్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ సహకార అధికారి

**సూర్య మల్యాల**



మల్యాల మండలంలోని పోతారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం జిల్లా వ్యవసాయ సహకార అధికారి మనోజ్ కుమార్ సందర్శించి తాగు సూచనలు ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సన్న రకం పరిధాన్యం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ లేని విధంగా 500 వందలు బోనస్ ఇవ్వడం వల్ల రైతులకు అదనంగా ఆదాయం లభిస్తుందని అన్నారు అనంతరం మనోజ్ కుమార్‌ను సన్మానించారు ఈ కార్యక్రమంలో పోతారం సింగల్ విండో చైర్మన్ రైతుల పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప పడి పూజ

**సూర్య-కథలాపూర్**



మండల కేంద్రంలోని మాస్ట్రో ప్లే స్కూల్‌లో శనివారం నిర్వహించిన అయ్యప్ప పడి పూజను ఘనంగా నిర్వహించారు. భక్తులు భక్తి శ్రద్ధలతో అయ్యప్ప నామ స్మరణ చేస్తూ పడి పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయ్యప్ప దీక్షపరులకు, భక్తులకు మాస్ట్రో పాఠశాలల కరస్పాండెంట్ ఆకుల రాజేష్ అన్న ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో గురు స్వామి అంబటి శ్రీనివాస్, ఆలయ కోశాధికారి జుంబర్తి రమేష్, ఉపాధ్యక్షులు గట్ల ఆనంద్, సహాయ కార్యదర్శి కాసు క్రాంతి కుమార్, ప్రచార కార్యదర్శి చలిగంటి వినోద్ కుమార్, సాంస్కృతిక కార్యదర్శి ఆరె లక్ష్మీనారాయణ, ఆడిటర్ నీలి శ్రీనివాస్, సలహాదారు రాజగోపాల్, కథలాపూర్ గురుస్వామి చిన్నారెడ్డి, అయ్యప్ప దీక్షాపరులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పుట్టపర్తి సాయిబాబా జన్మదిన వేడుకలు

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కొండాపూర్ గ్రామంలో శనివారం రోజు పుట్టపర్తి సాయిబాబా 99వ జన్మదిన వేడుకలను సాయిరాం సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదట సాయిరాం చిత్రపటాన్ని పల్లకి సేవలో ఊరేగింపు చేస్తూ నగర సంకీర్తనలు చేశారు. అనంతరం సాయిరాం ఆలయంలో కేక్ కట్ చేసి భక్తులకు స్వీట్లు పంచి, అనాధలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సేవా దళ్ కన్వీనర్ వడ్లగట్ట గణేష్, యూత్ కోఆర్డినేటర్ శ్రీ గాదె రత్నాకర్ చారీ, గ్యాదే చంద్రశేఖర్, వడ్లగట్ట జగదీశ్వర్, రాంపెల్లి రాజయ్య, మహిళా కన్వీనర్ మెన్నేని గంగమ్మ, హరిత, గిరిజ, అనుమల్ల గంగవ్వ, సుమలత, హాసినిలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆ పాఠశాలలో పనిచేసే రాళ్లబండి విజయ పదివేల రూపాయల విలువగల యూనిఫామ్‌లను శనివారం ఉచితంగా అందజేసింది. తమ పాఠశాలలో చదివే పిల్లలు ఎలాంటి ఇబ్బందులకు ఉండకుండా, గౌరవంగా పాఠశాలకు రావడానికి యూనిఫాములను అందజేసినట్లు ఆమె తెలిపారు. సొంత డబ్బులతో పిల్లలకు యూనిఫామ్ లు అందించిన విజయ మేడం ను పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ప్రదీప్ కుమార్, సురేందర్, రోస్ లీనా, చందా సుకన్య, సరిత, జమున, పిఈటి భాగ్యలక్ష్మి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుల దాతృత్వం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం నరసింహుల పల్లె గ్రామానికి చెందిన కుమార స్వామి అనారోగ్యంతో ఇటీవల మరణించాడు. 1999-2000 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన తన తోటి స్నేహితులు వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలనే సదుద్దేశంతో శనివారం రూ. 10 వేలు స్నేహితుల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు ఉయ్యాల రాజు, కళ్యాణం రాజు, మొహమ్మ ద్ ఖాజా, మోటం శ్రీనివాస్, మాదాసి సునీల్, గిరవేణ కుమార్, నీల కుమారస్వామి, గెల్లు కుమార్, కొండిల్ల పరమేష్, మహమ్మద్ ముక్రం ఖాన్, పిట్టల సురేష్, బొమ్మ నాగరాజ్ పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో బిజెపి సంబరాలు

**సూర్య, హుజురాబాద్**



మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ ఘన విజయం సాధించడం పట్ల బీజేపీ నాయకులు శనివారం హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా తిరిగి ప్రచారం చేసిన అన్ని నియోజక వర్గాల్లో కాంగ్రెస్ ఓడిపోయిందని అన్నారు. కాంగ్రెస్ దొంగ హామీలు ఎవరు నమ్మలేదని, కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పి బీజేపీ కి పట్టం కట్టారని అన్నారు. ఈ సంబరాల్లో జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్, నల్ల సుమన్, కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, తుమ్మల శ్రీనివాస్, రావుల వేణు, గంట సంపత్, బొరగాల సారయ్య, శ్రీనివాస్, ఆవుల సదయ్య, కొలిపాక వెంకటేష్, రాపాక రాజు, తాళ్లపల్లి దేవేందర్, హరీష్, రాజు, సమ్మయ్య, రాజు, బాబర్, రాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- దెయ్యాలు వేదాలు వల్లించినట్లు బిజెపి బిఆర్ఎస్ నాయకుల మాటలు**

**- అంతటా జెండా పండగ.. ప్రజా పాలన సంబరాలు - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ప్రియతమ నాయకుడు సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు నగరంలోని నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నెలకు 60 లక్షల మంది మహిళలు కరీంనగర్ జిల్లాలో ఉచిత బస్సు పథకాన్ని వినియోగించుకుంటున్నారని చెప్పారు. ఉచిత విద్యుత్ ద్వారా అక్టోబర్ నెల వరకు ఒక లక్షా యాభై ఆరు వేల విద్యుత్ కనెక్షన్ల లబ్ధిదారులకు ఆరు కోట్ల పైచిలుకు సబ్సిడీని ప్రభుత్వం డిస్కంలకు ఉచిత విద్యుత్ కోసం అందించిందన్నారు. 500 రూపాయలకే మహాలక్ష్మి పథకం ద్వారా గ్యాస్ సిలిండరును అందిస్తున్నామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని ఎత్తివేసే కుట్ర జరిగిందని అంతేగాక కార్పొరేట్ ఆస్పత్రులకు బకాయిలు చెల్లించనందువల్ల పేద మధ్యతగతి ప్రజలు కార్పొరేట్ వైద్యం కోసం విలవిలలాడారని ,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఐదు లక్షలున్న పరిమితిని పది లక్షలకు పెంచి కార్పొరేట్ హాస్పిటలకు ఆరోగ్యశ్రీ బిల్లులను నిత్యం చెల్లిస్తుండడంతో పేదలు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా పొందగలుగుతున్నారని ఇది కాంగ్రెస్ ప్రభుత్వ ఘనత అని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను పేద, మధ్యతరగతి ప్రజల కోసం కేటాయించబోతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు ఒకే చోట కలిసి చదువుకునే విధంగా ఇంటిగ్రేటెడ్ గురుకులాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందిని, రేవంత్ రెడ్డి సర్కార్ వచ్చాక ప్రభుత్వ ఉద్యోగాలు రాసే అభ్యర్థులకు వయస్సు పరిమితిని కూడా పెంచిందని గుర్తు చేశారు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాలను భర్తీ చేసే ప్రక్రియకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు నెల గడిచినా జీతం రాక ఇబ్బందుల పాలు గురి చేసినటువంటి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతినెల మొదటి తారీఖు జీతం పడేట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. రైతులను మహిళలను అన్ని వర్గాలను ఆదుకుంటున్న ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. రాత్రనగా, పగలనకా ప్రజా సంక్షేమం కోసం పాటుపడి పని చేస్తుంటే, కంటగింపుతో అధికారం కోల్పోయిన బాధతో హరీష్ రావు, కేటీరామా రావు,గంగుల కమలాకర్,కౌశిక్ రెడ్డి డ్రామాలను ప్రజలు చీదరించుకుంటున్నారని కేవలం సోషల్ మీడియాలో క్రియేటివిటీ కోసమే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు మాత్రమే వీరి డ్రామా కంపెనీ పని చేస్తుందని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధిపట్ల సంతోషంగా ఉన్నారని చెప్పారు.కరీంనగర్లో పది రూపాయల పనికి వంద రూపాయలు ప్రజా ధనాన్ని లూటీ చేసిన నాయకులూ కూడా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. కేబుల్ బ్రిడ్జి డైనమిక్ లైటింగ్ సిస్టం కోసం ఆరున్నర కోట్లు ఖర్చుపెట్టి, చౌరస్తాల సుందరీకరణ పేరుతో, ఇష్టానుసారంగా అంచనా వ్యయం పెంచేసి లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల సంక్షేమం కోసం సబండ వర్గాల సుఖశాంతుల కోసం అహర్నిశలు కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా సబ్బండ వర్గాల ప్రజలు ఉండాలని వారందరి సమక్షంలో కాంగ్రెస్ జెండా పండుగను గర్వంగా నిర్వహిస్తామన్నారు.బిజెపి కేవలం కౌంటర్ ప్రకటనలిచ్చుడు తప్ప కేంద్రంలో అధికారంలో ఉండి కూడా ఏ ఒక్క పని చేయని అసమర్థ పార్టీ అని అన్నారు. బండి సంజయ్ కుమార్ కేంద్ర మంత్రి గా ఉండి కూడా కరీంనగర్ కు ఏమీ చేయలేక పోతున్నారని ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని నరేందర్ రెడ్డి హితవు పలికారు.ఈ విలేఖరుల సమావేశంలో సమద్ నవాబ్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,దండి రవీందర్, పోరండ్ల రమేష్, షబానా మహమ్మద్,రజితా రెడ్డి,మేకల నర్సయ్య, జీడి రమేష్, నెల్లి నరేష్, పెద్దిగారి తిరుపతి, లయక్, సలీం,ముల్కల కవిత, యనమల మంజుల, ఊరడి లత, అస్తపురం తిరుమల, మహా లక్ష్మి, ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఎలాంటి విద్యుత్ సరఫరా నిలిపవేయకుండా సబ్ స్టేషన్ లో మరమ్మత్తులు

**సూర్య కరీంనగర్ టౌన్**



TGNPDCL గతంలో సబ్ స్టేషన్ లలో మరమ్మత్తులు చేయాలంటే విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగేది. సబ్ స్టేషన్ మరమ్మత్తులు చేస్తున్నంతసేపు ఆ సబ్ స్టేషన్ పరిదిలోని కాలనీలన్ని విద్యుత్ సరఫరా నిలిపివేసేవారు. CMD కర్నాటి వరుణ్ రెడ్డి ఐఏఎస్ ఆలోచన ఆదేశాలు మెరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో శనివారం ఎలాంటి విద్యుత్ సరఫరా నిలిపవేయకుండా సబ్ స్టేషన్లో మరమ్మత్తులు నిర్వహించారు. ఉదయం 10:20 నుండి 12:20 వరకు టౌన్-6 సెక్షన్లోని SRR కాలేజీ ఉప కేంద్రం పరిదిలో విద్యుత్ సరఫరా అవుతుండగానే విద్యుత్ ఉపకేంద్రంలో అధికారులు మరమ్మత్తులు చేపట్టారు.ఈ పనులను ఎస్ఈ మేక రమేష్ బాబు, డిఈ జంపాల రాజం పర్యవేక్షించారు.ఈ పద్ధతిని అన్ని సబ్ స్టేషన్లలో పాటించి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చేస్తామని అధికారులు అన్నారు. ఇట్టి కార్యక్రమములో ADE TOWN-2 లావణ్య, ADE Town-1 శ్రీనివాస్, ADE Rural రఘు మరియు టౌన్-6 AE ఓంకార్, TRE వింగ్, ప్రొటెక్షన్ వింగ్, టౌన్-6 సిబ్బంది, Sub-Eng. మహేష్, FM-సత్యనారాయణ, LI-B.సంతోష్, LI-K. యాదయ్య, లైన్ మెన్స్-R.శ్రీనివాస్, K. నర్సోజి, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ నాయకుడిని పరామర్శించిన ప్రణవ్

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన బిజెపి పార్టీ నాయకుడు ఎండి. అఖిల్ ఇటీవల గుండె ఆపరేషన్ చేసుకోగా ఆయనను శనివారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రణవ్ బాబు పరామర్శించి ఆయనకు మనోధైర్యాన్ని అందించాడు. ఆయనకు ఎలాంటి అవసరం ఉన్న మన వంతు సహాయ, సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు. ప్రణవ్ వెంట మండల నాయకులు గంగాడి తిరుపతిరెడ్డి, రఘుపాల్ రెడ్డి, ఎండి. సాహెబ్ హుస్సేన్, మండల నాయకులు తదితరులు ఉన్నారు.

## సీఎం కప్ యోగా కరీంనగర్లో నిర్వహించాలి

**- తెలంగాణ యోగా అసోసియేషన్ చైర్మన్ రవీందర్ సింగ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించనున్న సీఎం కప్ యోగా పోటీలు కరీంనగర్లో నిర్వహించాలని తెలంగాణ యోగా అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవిని కోరారు. ఈ మేరకు శనివారం రవీందర్ సింగ్ తో పాటు తెలంగాణ యోగా అసోసియేషన్ ఇన్చార్జి ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి తో కలిసి రాష్ట్రంలో యోగా అసోసియేషన్ కార్యకలాపాల గురించి వివరించారు. ప్రతిష్టాత్మకమైన సీఎం కప్లో యోగాకు అవకాశం ఇవ్వడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో జరిగే యోగ పోటీలను తమ అసోసియేషన్ ప్రధాన భూమికగా వ్యవహరించేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. సుదీర్ఘ అనుభవం ఉన్న తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులే కాకుండా టెక్నికల్ అఫీషియల్స్ సైతం ఉండడంతో సీఎం కప్ యోగ పోటీలు విజయవంతం చేస్తామని వారు తెలిపారు. ఇటీవల జరిగిన జాతీయస్థాయి యోగాలో తెలంగాణ క్రీడాకారుడు పురాణం దీపక్ స్వర్ణ పతకం సాధించిన విషయమే శాట్ ఎండి దృష్టికి తీసుకెళ్లారు.

## నిరుపేద కార్మికులకు బ్లాంకెట్లు పంపిణీ

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ పరిసర ప్రాంతాల్లో ఇటుక బట్టీలు, కూలి పని చేసుకుని నిరుపేద కుటుంబాలకు ప్రస్తుతం చలికాలం సందర్భంగా గుడిసె ప్రాంతాల్లో నివసించే వారికి చలి తీవ్రత ఎక్కువ ఉండడం వలన వాళ్ళు ఇబ్బందులు పడుతున్నారు.వారికి అవసరాల నిమిత్తం కరీంనగర్ ఆర్యవైశ్య జిల్లా మహాసభ మహిళా ఆధ్వర్యంలో బ్లాంకెట్లు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది.ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది కనుక అందరూ తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్, లావణ్య పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి జాతర కమిటీ ఎన్నిక

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం రేకొండ గ్రామ పెద్దమ్మ తల్లి జాతర కమిటీ చైర్మన్ గా పిట్టల శ్రీనివాస్ ఎన్నికయ్యారు.శనివారం రేకొండ గ్రామంలో జరిగిన ముదిరాజ్ సంఘం సమావేశంలో పెద్దమ్మతల్లి జాతర నిర్వహణ కమిటీని ఎన్నుకున్నట్లు చైర్మన్ శ్రీనివాస్ తెలిపారు.కార్యదర్శిగా పిట్టల అంబదాస్, వైస్ చైర్మన్ గా కోలిపాక కుమార్ స్వామి,ప్రధాన కార్యదర్శి తీగల చంద్రమౌళిలను ఎన్నుకున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. వచ్చే నెల డిసెంబర్ 17న పోచమ్మ బోనాలు,18న పెద్దమ్మతల్లి బోనాలు,19న పెద్దమ్మ తల్లి జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని శ్రీనివాస్ పేర్కొన్నారు.తమపై నమ్మకంతో తమను ఎన్నుకున్న కుల బంధువులకు,కుల పెద్దలకు జాతర కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## భగవతిలో చిన్నారుల ఫ్యాన్సీ షో

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




స్థానిక భగవతి పాఠశాలలో ప్రీ ప్రైమరీ చిన్నారుల ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్లో చిన్నారులంతా విభిన్నమైన వేషధారణలతో వేదికపై సందడి చేశారు. కార్యక్రమాన్ని పాఠశాల ఛైర్మన్ బి. రమణా రావు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించగా చిన్నారులు తమదైన శైలిలో తమ వేషధారణలు ప్రదర్శిస్తూ చాలా చక్కగా వివరించారు.చిన్నారులు పర్యావరణ హితమైన Save Trees, Save Water అనే వేషధారణలు, అదే విధంగా వృత్తిపరమైన డాక్టర్, టీచర్, లాయర్, కలెక్టర్, బాల కార్మికులుగా, పౌరాణిక సంబంధమైన రాణి రుద్రమదేవి, రాణి లక్ష్మీబాయి, హనుమాన్, సీతాకోకచిలుకలుగా వివిధ వేషధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు.పాఠశాల ఛైర్మన్ బి. రమణా రావు మాట్లాడుతూ విద్యార్థులకు బాల్య దశలోనే వివిధ వృత్తుల పట్ల, పర్యావరణం పట్ల, పౌరాణిక గాధల పట్ల అవగాహన కలిగే విధంగా ఈ ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ దోహదపడుతుందని, చిన్నారుల్లో సృజనాత్మక ధోరణి వెల్లివిరుస్తుందని తెలియచేస్తూ ఇందుకు సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలియచేస్తూ చిన్నారులను ప్రోత్సహిస్తూ తమ ఆశీర్వాదాలు అందచేశారు.

## పాఠశాల గది నిర్మాణం కొరకు విరాళం

**సూర్య కరీంనగర్ టౌన్**




శ్రీ సరస్వతీ విద్యాపీఠం ద్వారా నిర్వహింపబడుచున్న శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల కరీనగరమును ఇంటర్నేషనల్ స్కూల్గా మార్పు చేయుటకు విద్యాపీఠం సంకల్పించినది. అందులో భాగంగా పాఠశాలలో చేపట్టిన భవన నిర్మాణంలో ఒక గదికి పొన్నాల హనుమయ్య జ్ఞాపకార్థం పొన్నాల పద్మలత తిరుపతి ( మైత్రి హెూటల్) 8,00,000/- ఎనిమిది లక్షల రూపాయలు విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నా రెడ్డి ,సహ కార్యదర్శి కొండా గంగాధర్,సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వరరావు, బొడ్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారని ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

## దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేసిన యగ్నేష్

**సూర్య గంగాధర**



గంగాధర మండలం ఉప్పర మల్యాల గ్రామంలోని పోచమ్మ (శీతల దేవి) ఆలయ నిర్మాణానికి చొప్పదండి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు వోడ్నాల యగ్నేష్ శనివారం విరాళం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవాలయ నిర్మాణం కోసం 20వేల రూపాయలు విరాళం అందజేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొల్లాడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మోతే నరసింహారెడ్డి,మాజీ ఎంపీటీసీ ముద్దం నగేష్, విజయేందర్, దోమకొండ మహేష్,కిషన్, పిట్టల మల్లేశం, ఓడ్నాల వంశీ, కముటం శ్రీనివాస్, ఆముదాల రోహిత్ రెడ్డి, గ్రామ ప్రజలు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# రాజకీయ వైశ్యామ్యాలను పక్కనపెట్టి తెలంగాణ అభివృద్ధికి సహకరించాలి

- రూ.23 కోట్ల కేంద్ర నిధులతో గంభీరావుపేటలో అభివృద్ధి పనులు ప్రారంభం
- లింగన్నపేట- కోరుట్లపేటకు బిటి డబల్ రోడ్డు
- గంభీరావుపేట - మల్లారెడ్డిపేట మానేరు వాగు పై హై లెవెల్ బ్రిడ్జి రూ.8.30 కోట్ల వ్యయంతో ప్రారంభం
- కాంగ్రెస్ సైతం బీఆర్ఎస్ బాటలోనే నడుస్తోందన్న బండి సంజయ్
- తెలంగాణ సొమ్మును ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలకు ఖర్చు చేస్తున్నారని మండిపాటు
- హామీల అమలులో మొండి చేయి చూపుతున్నారని ధ్వజం
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**సూర్య గంభీరావుపేట**

రాజకీయ వైషమ్యాలను పక్కనపెట్టి తెలంగాణ అభివృద్ధికి ప్రతి ఒక్క పార్టీ సహకరించాలని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.గంభీరావుపేట మండలంలో శనివారం రూ.23 కోట్ల కేంద్ర నిధులతో అభివృద్ధి పనులను శ్రీకారం చుట్టారు.లింగన్నపేట నుండి కోరుట్లపేట 9కిలోమీటర్ల వరకు నిర్మించిన బిటి డబల్ రోడ్డును బండి సంజయ్ ప్రారంభించారు.అలాగే గంభీరావుపేట నుండి మల్లారెడ్డిపేటకు వెళ్లే దారిలో తాళ్ల ఎల్లమ్మ ఆలయం సమీపనా మానేరు వాగుపై రూ.8.30 కోట్ల కేంద్ర నిధులతో నూతనంగా నిర్మించిన హైలెవెల్ బ్రిడ్జిని కేంద్ర మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ దేవాలయం వద్ద బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు..గతంలో గంభీరావుపేట ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు లింగన్నపేట నుండి కోరుట్లపేట వరకు రూ.15 కోట్ల వ్యయంతో రోడ్డును నిర్మించామని అలాగే గంభీరావుపేట -మల్లారెడ్డిపేట మానేరు వాగుపై రూ.8.30 కోట్ల వ్యయంతో నూతనంగా హైలెవెల్ బ్రిడ్జిని నిర్మించామని ఈరోజు వాటిని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు.గతంలోనూ కేంద్ర ప్రభుత్వం సిరిసిల్ల నియోజకవర్గ అభివృద్ధికి ఎన్నో నిధులిచ్చింది. అయితే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం తమ సొమ్ముగా ప్రచారం చేసుకున్నాయి. రాజకీయ వైషమ్యాలతో గత ప్రభుత్వం కుట్రలు చేసింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ తోవలో నడుస్తోంది. రాజకీయ వైషమ్యాలు సృష్టించి అభివృద్ధి జరగకుండా చేస్తోంది. కేంద్రంతో వైరం పెట్టుకుంటోంది. పేరు ప్రఖ్యాతుల కోసం మొండి పట్టుకు పోయి షో పొలిటిక్స్ చేస్తోంది. ఇది మంచి పద్ధతి కాదు. మితిమీరి విమర్శలు చేసి తెలంగాణ ప్రజలకు అన్యాయం చేయొద్దని కోరారు. తెలంగాణ సొమ్మును ఇతర రాష్ట్రాల ఎన్నికల కోసం ఖర్చు పెట్టడం ఏ మాత్రం మంచి పద్ధతి కాదు. గతంలో కేసీఆర్ తెలంగాణ డబ్బును పంజాబ్, కర్నాటక రాష్ట్రాల్లో ఖర్చు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం తెలంగాణ సొమ్మును మహారాష్ట్ర ఎన్నికల్లో ఖర్చు చేసింది. ఇక్కడ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మొండి చేయి చూపిందన్నారు.మహారాష్ట్ర ప్రజలు వాస్తవాలు గమనించారు. కాంగ్రెస్ ను ఓడించి బీజేపీకి పట్టం కట్టారు. అక్కడ వార్ వన్ సైడ్ అయ్యింది. జార్ఖండ్ లో టఫ్ ఫైట్ నడుస్తోంది. ఇతర రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల్లోనూ బీజేపీ మెజారిటీ సీట్లు సాధించింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఆమోదం తెలిపారు. ప్రతి ఒక్క పార్టీ రాజకీయ వైషమ్యాలను పక్కనపెట్టి తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని బండి సంజయ్ కోరారు. ఈ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మట్ట వెంకటేశ్వర రెడ్డి రాష్ట్ర నాయకులు కోక్కు దేవేం దర్ యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి మండల అధ్యక్షుడు గంట అశోక్ జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ ప్రసాద్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ నాయకులు పత్తి స్వామి రాజ్ కోడె రమేష్ నాతో పాటు పలువురు నాయకులు ఆయా శాఖల అధికారులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల కలెక్టరేట్‌లో నీటి గోస

**సూర్య జగిత్యాల**




జగిత్యాల కలెక్టరేట్‌కు రెండు రోజులుగా మున్సిపల్ వాటర్ సప్లై నిలిచిపోయింది. దీంతో ఉద్యోగులు, కలెక్టరేట్‌కు ఆయా పనుల నిమిత్తం వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కలెక్టరేట్ కు నీటి సరఫరా చేసే పైపు పగిలిపోవడంతో నీరు లేక కనీస అవసరాలు తీర్చుకోవ డానికి సైతం ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై ఏవోను వివరణ కోరగా తాను శుక్రవారం సెలవులో ఉన్నానని, నీరు లేని విషయం మున్సిపల్ కమీషనర్ దృష్టికి తీసుకెళ్లానని వివరించారు. అయితే జిల్లా పరిపాలనాధికారి కార్యాలయానికే రెండు రోజుల నుండి నీటి సరఫరా నిలిచిపోయినా అధికారులు జాప్యం చేయడం వారి నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అని ఆరోపణలు వినిపిస్తున్నాయి

## నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ పెద్దపీట

**- ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్- కాలువ నిర్మాణ పనులకు భూమి పూజ**

**సూర్య చందుర్తి**



వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ పెద్దపీట వేసిందని వేములవాడ నియోజకవర్గంలో పెండింగులో ఉన్న ప్రాజెక్టు నిర్మాణ పనులకు నీటిపారుదల శాఖ మంత్రి సహకారంతో ప్రభుత్వం కేటాయించి ఒదని త్వరలోనే పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం సెలవుల గ్రామంలోని లచ్చపేట తండా రిజర్వాయర్ నింపుటకుగాను కాలువ నిర్మాణ పనులను ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులుఆది శ్రీనివాస్ శనివారం రోజున ఓయ్ పూజ చేసి కాల్వ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుద్రంగి రిడ్జ్ నుండి సనుగుల లచ్చ పేటతండా రిజర్వాయర్ వరకు మార్చిలోగా కాలువ పనులు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతపంటీ రామస్వామి, రుద్రంగి చందుర్తి మండలాల కాంగ్రెస్ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక ప్రాంతాలకు విహారయాత్రలకు వెళ్లడం ద్వారా విద్యార్థులకు అవగాహన

**- కలెక్టర్ పమేలా సత్పతి**

**- తెలంగాణ దర్శినిపై కలెక్టర్ సమీక్ష**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో శనివారం తెలంగాణ దర్శిని కార్యక్రమ ంపై పర్యాటక శాఖ కమిటీ సమావేశం కలెక్టర్ పమేలా సత్పతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమం కింద ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను పర్యాటక, చారిత్రక ప్రాంతాల సందర్శనకు తీసుకెళ్లనున్నారు. రెండో తరగతి నుంచి డిగ్రీ వరకు చదివే విద్యార్థులను నాలుగు కేటగి రీలుగా విభజించి.. ఎకో టూరిజం, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, వారసత్వ, సాంస్కృ తిక ప్రదేశాలకు, పార్కులకు తీసుకెళ్లనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో లక్ష మంది విద్యార్థులను పర్యాటక ప్రాంతాలకు తీసుకెళ్ళనున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటక ప్రాంతాలకు విహారయాత్రలకు వెళ్లడం ద్వారా మన సంస్కృతి సంప్రదా యాలు, చారిత్రక ప్రదేశాలపై విద్యార్థులకు అవగాహన కలుగుతుం దన్నారు.అనంతరం విద్యార్థులను తీసుకెళ్లే పర్యాటక ప్రాంతాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా టూరిజం ఇన్ చార్జి అధికారి రాంబాబుకు పలు సూచనలు చేశారు.మొదట కేజీబీవీలు, మోడల్ స్కూల్లో చదివే విద్యార్థినులను విహారయాత్రలకు తీసుకెళ్లాలని నిర్ణయించారు. వీరితో పాటు అదనంగా జిల్లా నుంచి గిరిజన విద్యార్థులు 70 మంది వెళ్ళను న్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు), ట్రైనీ ఐఏఎస్ అజయ్ యాదవ్, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నాగార్జున, ఆర్టీసీ ఆర్ఎం సుచరిత, డీఐఈఓ జగన్మోహన్ రెడ్డి, ఆర్కియాలజీ ఏడీ సాగర్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జనార్ధన్, దేవాదాయ, విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా దీపోత్సవం

- సత్యనారాయణ వ్రతాలు
- తులసీ కల్యాణం
- దీపాలు వెలగించి భక్తి ప్రవత్తులు చాటుకున్న భక్తులు
- భక్తులతో కిటకిటలాడిన దుర్గాభవానీ ఆలయం



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కార్తీక మాసంలో భాగంగా శనివారం కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ దేవాలయంలో ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో కార్తీక మాస లక్ష దీపకాంతుల మహోత్సవం కనుల పండువగా జరిగింది. అమ్మవారికి కార్తీక మాస ప్రయోక్త చతుషష్టి పూజలు, దీపసంకల్పం, దీపారాధన, మహామంగళ హారతి. దీప విశిష్టత ప్రవచనాలు జరిగాయి. దీపసంకల్పన అనంతరం ఏకకాలంలో దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని సుందరేశ్వర స్వామి ఆలయం ముందు, అమ్మవారి ఆలయంలోని ద్వజస్తంభం, ఆలయ ప్రాంగణం, ఆలయ ఆవరణలో భక్తులు కార్తీక దీపాలు వెలిగించి దీపారాధన చేసారు. అమ్మవారి సన్నిధిలో పురాణం మహేశ్వర శర్మ సామూహిక సత్యనారాయణ వ్రతాలు, తులసీ కల్యాణం నిర్వహించి ఆధ్యాత్మిక ప్రసంగం చేసారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు వేములవాడ ద్రోణాచారి, నీరుమల్ల తిరుపతి, కార్పోరేటర్ వంగల శ్రీదేవి పవన్‌లతోపాటు భక్తులు పాల్గొన్నారు.





# గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి

**- సమగ్ర కులగణన సర్వేను ప్రజలందరు ఉపయోగించుకోవాలి**
**- గడప గడపకు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను అందజేస్తా**
**- బందోబస్తు నడుమ ఇంటింటికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ - వొడితల ప్రణవ్**

**సూర్య, వీణవంక**

గ్రామ సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, దాంట్లో భాగంగానే మన ఊరు-మన కాంగ్రెస్ కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వెళ్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో తొమ్మిది లక్షల 20వేల విలువ చేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, మన ఊరు మన కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలకు, ప్రజలకు భరోసానిస్తూ గ్రామంలోని ప్రధాన సమస్యలను తెలుసుకుంటూ ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అలాగే సమగ్ర కులగణన ద్వారా రాబోయే కాలంలో ప్రజలకు మరిన్ని మంచి కార్యక్రమాలు తీసుకురావడానికి ఉపయోగపడుతుందని, ఈ సర్వే పట్ల అవగాహన లేని వ్యక్తులు సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, దీనిపై ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. వీణవంక మండలానికి



సంబంధించి ఇప్పటికే 78 లక్షల అభివృద్ధి నిధులు మంజూరు చేశామని, దానికి సంబంధించి ప్రొసీడింగ్స్ కూడా వచ్చాయని, రాబోయే కాలంలో మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని అన్నారు.

**- బందోబస్తు నడుమ చెక్కుల పంపిణీ**

దళిత బంధు లబ్ది దారులకు కాంగ్రెస్ నాయకులను అడ్డుకోవాలని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పిలుపు ఇవ్వడంతో దానిని సైతం లెక్కచేయకుండా హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ దళిత కాలనీలోనే సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసి కాంగ్రెస్ పార్టీకున్న బలాన్ని నిరూపించాడు. దళితుల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకొని అన్ని నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత బంధు రెండో విడత నిధులను టిఆర్ఎస్ ప్రభుత్వం కావాలనే ఆపి, కాంగ్రెస్ పై కుట్ర పన్నుతూ మేమే ఆపామని ఆరోపిస్తున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం అధికారంలో ఉండి కూడా దళితులకు రెండో విడత నిధులను ఎందుకు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. అప్పుడు మీరు ఎమ్మెల్సీగా ఉండి కూడా దళిత బంధు నిధులను ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కల్లబొల్లి మాటలు మాట్లాడుతూ మా ప్రభుత్వంపై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. దళితుల సమస్యలు ఏంటో తానే స్వయంగా తెలుసుకోవడానికి వస్తే దళితులు తమను అడ్డుకోవాలని స్వయంగా ఎమ్మెల్యే పిలుపునివ్వడం దేనికి సాంకేతం అని అన్నారు. ఇలాంటి చిన్న పిల్లల చేష్టలను మానుకోవాలని, ఎవరైనా పని చేసేది ప్రజల శ్రేయస్సు కోసమేనని అన్నారు. దళిత బంధు రెండో విడత నిధులకై కృషిచేసి త్వరలోనే ఫ్రీజింగ్ లో ఉన్న డబ్బులను వారికి అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మర్కెట్ కమిటి డైరెక్టర్లు కామిడి శ్రీపతి రెడ్డి, మాదాసు సునీల్, రషీద్ పాషా, నల్లగొని సతీష్, ఎక్కేటి రఘుపాల్ రెడ్డి, గంగాడి తిరపతి రెడ్డి, చీనాల ఐలయ్య, పుల్లురి కుమార్, సాహెబ్ హుస్సేన్, కల్వల సదాశివ రెడ్డి, జున్నుతుల మధుకర్ రెడ్డి, ఓరేం శ్రీనివాస్, నల్ల కొండల్ రెడ్డి, పంజాల సతీష్ గౌడ్, మేకల ఎల్లారెడ్డి, పత్తి సమ్మిరెడ్డి, పైడి కుమార్, కర్ర రాంగోపాల్ రెడ్డి, గట్టయ్య, మధుకర్, భగవన్ రెడ్డి, జైపాల్ రెడ్డి, జగన్ రెడ్డి, తిరపతి, దుర్గం బిక్షపతి, దేవేందర్ రెడ్డి, పర్లపెల్లి రమేష్, రాజయ్య, లక్ష్మణ్, సమ్మయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.





## సంస్కృతభాష సర్టిఫికెట్ కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సంస్కృత భాష సంవత్సర సర్టిఫికెట్ కోర్సును పూర్తి చేయుటకు 2024-25 విద్యా సంవత్సరానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంస్కృత అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ డా.ఎం.లక్ష్మణరావు ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఢిల్లీ ఆధ్వర్యంలో స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో మరియు డైట్ కళాశాలలో సంస్కృత భాష సర్టిఫికెట్ కోర్సుకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన వివరించారు. సంస్కృత భాష పరిచయం లేనప్పటికీ, సంస్కృతం నేర్చుకోవాలని ఆసక్తి కలిగిన 15 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ ఈ సర్టిఫికేట్ కోర్సుకు అర్హులని చెప్పారు. గృహిణులు, విద్యార్థులు,భాషా అభిమానులు, రిటైర్డ్ అయిన ఉద్యోగులు అధిక సంఖ్యలో ఈ కోర్సులో చేరి సంస్కృత భాష వ్యాప్తికి తోడ్పడాలని కోరారు. పూర్తి వివరాలకు సంస్కృత అధ్యయన కేంద్ర శిక్షిక లెక్కల రమని 8897393860 ఫోన్ నంబర్లో సంప్రదించవచ్చని తెలిపారు.

## జాతీయస్థాయికి ఎంపికైన అద్వైతను అభినందించిన కరీంనగర్ సీపీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జాతీయస్థాయికి ఎంపికైన కమటం అద్వైతను కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి శనివారం అభినందించారు. డిసెంబర్ 11నుంచి 17వరకు పంజాబ్ రాష్ట్రంలో లుధియానాలో జరగనున్న స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ టోర్నమెంట్ లో కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గుండి గోపాల్ రావుపేటకు చెందిన అక్షర హైస్కూల్లో చదువుతున్నటువంటి కమటం అద్వైత అండర్14 బాలికల విభాగంలో మైనస్ 22బరువు విభాగంలో నేషనల్‌కు ఎంపికైనారు. ఎంపిక అయిన విషయం తెలుసుకున్న కరీంనగర్ జిల్లా సిపి అభిషేక్ మహంతి అద్వైతను అభినందిస్తూ జాతీయస్థాయి టోర్నమెంట్లో బాగా ఆడి జిల్లాకు పేరు తీసుకుకోవాలని సూచించారు. అక్షర స్కూల్ చైర్మన్ మినుకుల మునీందర్, డైరెక్టర్ రాధా, కరీంనగర్ కరాటే జనరల్ సెక్రటరీ డాక్టర్ బొల్లి ఐలయ్య ముదిరాజ్, ఇంటర్నేషనల్ జపాన్ బ్లాక్ బెల్ట్ డిప్లమా కోచ్ సుంకే రాజు, తల్లిదండ్రులు కమటం శ్రీనివాస్ మమత, అద్వైతకు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రణవ్ సిఎంఆర్ఎఫ్ చెక్కులు ఎలా పంపిణీ చేస్తారు..?

**- బిజెపి**

**సూర్య, వీణవంక**



హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడాన్ని బిజెపి మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి తీవ్రంగా తప్పు పట్టారు. ఈ మేరకు శనివారం ఆయన మాటాడుతూ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన వొడితల ప్రణవ్ అసలు ఆయన ఎవరని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలిచిన ప్రజాప్రతినిదా లేక కాంగ్రెస్ ప్రభుత్వం నామినేట్ చేసిన వ్యక్తా? అనే విషయం తెలియడం లేదని, ఎందుకంటే వీణవంకలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఏ ప్రోటోకాల్ ప్రకారం ప్రణవ్‌కు పోలీస్ ఎస్కార్ట్, బందోబస్తు కల్పించిందనే విషయం ప్రజలకు అర్థం కావడం లేదన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు ప్రభుత్వానివా లేక, కాంగ్రెస్ పార్టీవా అనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎలాంటి అర్హత లేకుండా ప్రభుత్వ సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన వొడితల ప్రణవ్‌పై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తామని చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నర్సింహారాజు, బీజేపీ సీనియర్ నాయకులు పెద్ది మల్లారెడ్డి, ముత్యాల రవీందర్, ఐటి సెల్ కన్వీనర్ వినోద్, ఎనగంటి శ్రీనివాస్, మంతెన శ్రీనివాస్, శివరాత్రి శంకర్, నవీన్, హరీష్, శివ, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## సత్య సాయిబాబా 99 వ జయంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో సత్యసాయిబాబా 99వ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. శనివారం రోజున సిరిసిల్ల శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో బాబా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నగర సంకీర్తన, పల్లకి సేవ,పాదుక పూజ,సాయంత్రం వేదము, భజన,కేక్ కటింగ్ నిర్వహించారు.తదనంతరం బాలవికాస్ పిల్లలచే సాయి మాటే రాచబాట సంగీతం నృత్య రూపకం ప్రదర్శించారు.ఆ తర్వాత హారతి ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవ సమితి కన్వీనర్ అన్నదాస్ రాము,సుధా పూర్ణ చందర్,సంగీతం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు హుజురాబాద్‌కు మాజీ మంత్రి హరీష్ రావు రాక

**సూర్య, హుజురాబాద్**

మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఆదివారం హుజురాబాద్ నియోజకవర్గంకు రానున్నారు. మొదట వీణవంక మండల కేంద్రానికి అనంతరం జమ్మికుంట ద్వారా హుజురాబాద్‌కు చేరుకుంటారు. ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం కార్యకర్తలతో ఆయన ముచ్చటించనున్నారు. మాజీ మంత్రి హరీష్ రావుతో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఇతర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

**సూర్య ముస్తాబాద్**



నామాపూర్ గ్రామ శివారులో ఉదయం 5 గంటల ప్రాంతములో ఆటోలో అక్రమ రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ముస్తాబాద్ గ్రామానికి చెందిన చదువుల భాస్కర్, అవునూర్ గ్రామానికి చెందిన అనారసి రాజేష్‌ల వద్ద నుండి 12 క్వింటాల్‌ల అక్రమ రేషన్ బియ్యాన్ని స్వాధీన పరచుకుని, వారిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు ముస్తాబాద్ ఎస్సై గణేష్ వెల్లడించారు.

## కేంద్ర మంత్రి బండికి వినతి

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట-లింగన్నపేట మానేరు వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం తొందరగా చేపట్టాలని, మండల కేంద్రంలో నూతన సమీకృత కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు కృషి చేయాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్‌కు రాచర్ల పార్థసారథి శర్మ శనివారం వినతి పత్రం అందజేశారు. మండలంలో పలు అభివృద్ధి పనుల నిమిత్తం బండి సంజయ్ రావడంతో ఆయనను కలిసి వినతి పత్రం అందజేయగా సానుకూలంగా స్పందించినట్లు పార్థసారథి శర్మ తెలిపారు.

## మద్యం సేవించి వాహనాలు నడపవద్దు

**- వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి**
**- డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 10 మందికి శిక్ష**

**సూర్య వేములవాడ**



మద్యం సేవించి వాహనాలు నడపవద్దని వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి హెచ్చరించారు. వేములవాడ రూరల్ మండల పరిధిలో ఇటీవల డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన 10 మందికి జ్యూడిషల్ ఫస్ట్ క్ క్లాస్ మేజిస్ట్రేట్ శనివారం శిక్ష వేధించినట్లు పేర్కొన్నారు. కాగా 10 మందిలో ముగ్గురికి ఒక రోజు జైలు శిక్ష తో పాటు వెయ్యి రూపాయలు జరిమానా, మిగతా ఏడుగురికి ఒక్కొక్కరికి 1500 రూపాయలు జరిమానా విధించటం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్ ఐ మారుతీ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపకూడదు అని అది మీకు, ఎదుటి వారికి ప్రమాదం అని హెచ్చరించారు. మీకు ప్రమాదం జరిగితే అది మీ కుటుంబంకి తీరని లోటు అని జరిమానా లు తాత్కాలికం అని మీలో మంచి ప్రవర్తన కోసమే అని, మార్పు మీలోనే జరగాలి అని కోరారు.

## చేప పిల్లల పంపిణీ

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల మత్యకారుల ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ పై దృష్టి సారించినట్లు జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ పని శివరామకృష్ణ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంతో పాటు కంచర్ల మద్దిమల్ల వన్ పల్లి అడవి పదిర గర్జనపల్లి గ్రామాలతో పాటు పలు గ్రామాలలోని చెరువులు కుంటల్లో ఒకేరోజు సుమారు రెండు లక్షల పైగా జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ పని శివరామకృష్ణ, కిరణ్ కుమార్, సహాయ మత్స్య పర్యవేక్షణ అధికారి, రాజన్న సిరిసిల్ల, ఎండి ఫయాజుద్దీన్, ఫీల్డ్ మాన్, ఆర్. శివ శంకర్, ఫిషరీస్ అసిస్టెంట్, జి. కిషన్, ఫిషర్ మాన్ జె. వెంకటేష్ ఆయా గ్రామాల సంఘ సభ్యులతో కలిసి చెరువులు కుంటల్లో పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ చెరువులు కుంటల్లో ఉచితంగా చేప పిల్లలను ఇవ్వడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని మత్స్యకారుల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెద్దపీట వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీర్నపల్లి ముదిరాజ్ సంగం అధ్యక్షుడు తౌటు అజయ్, తౌటు రాజు, శ్రీకాంత్ శేఖర్, పెద్దలు ఆయా గ్రామాల సంఘ అధ్యక్షులు సభ్యులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదం.... ఆ కుటుంబానికి శాపం

## - అనాధలైన రమేష్ కుమార్తెలు

**సూర్య, హుజురాబాద్**

రోడ్డు ప్రమాదం.... ఆ కుటుంబానికి శాపంలా మారింది....గత ఐదేళ్ల క్రితమే అనారోగ్యంతో తల్లి మృతి చెందగా.... పిల్లల బాగు కోసం తండ్రి కష్టపడి పనిచేస్తూ వారిని ప్రయోజకులుగా చేస్తున్న సమయంలోనే ఆ పిల్లల తండ్రిని రోడ్డు ప్రమాదం కబలించింది. పాపం... ఆ ఇద్దరు ఆడపిల్లలు ... తల్లి లేక... తండ్రి లేక అనాధలుగా... మారారు... ఆ పిల్లలకు వచ్చిన కష్టాన్ని చూసి కంటతడి పెట్టని వారు లేరు. వివరాలో కెళితే..... హుజురాబాద్ పట్టణంలో సైదాపూర్ క్రాస్ రోడ్ వద్ద శుక్రవారం రాత్రి మోటార్ సైకిల్ ను వేగంగా వస్తున్న కారు ఢీకొంది. ఈ సంఘటనలో ఎల్కతుర్తి ప్రాథమిక ఆరోగ్య





కేంద్రంలో హెల్త్ అసిస్టెంట్‌గా పనిచేసే వకులాభరణం రమేష్ (53) తీవ్రంగా గాయపడాడు. సంఘటన జరిగిన స్థలంలో ఉన్న పలువురు అతడిని వెంటనే 108లో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా వైద్యులు రమేష్ రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే మృతి చెందాడని తెలిపారు. కాగా మృతి చెందిన రమేష్ గతంలో హుజురాబాద్ పట్టణంలోని డాక్టర్ రామలింగా రెడ్డి ఆసుపత్రిలో ల్యాబ్ అసిస్టెంట్‌గా పని చేసే వాడు. ఈ క్రమంలో ఆయన అందరి అభిమానాన్ని చూరగొన్నాడు. రమేష్ తన విధులను సక్రమంగా చేస్తూ తన చుట్టూ ఉండే వారితో స్నేహంగా, అభిమానంతో ఉండేవాడు. ఎల్కతుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కూడా అందరితో మంచిగా మెదిలేవాడు. అందరి తలలో నాలుకల ఉండేవాడు. రమేష్ భార్య అనారోగ్యంతో గత కొన్నేళ్ల క్రితం మృతి చెందిన పిల్లల కోసం తను తిరిగి వివాహం చేసుకోకుండా కుటుంబాన్ని చూసుకుంటూ విష్ణత, పూజితలను పై చదువులు చదివించాడు. పిల్లలు సైతం కష్టపడి ఉన్నత చదువులు చదువుతున్న సమయంలోనే రోడ్డు ప్రమాదం వారిని సుడిగుండంలో నెట్టినట్లయింది. తల్లిదండ్రులు ఇద్దరు మృతి చెందడంతో ఆ పిల్లలను చూసినా ప్రతి ఒక్కరూ కంటతడి పెట్టారు.

**- మృతుడు రమేష్ కు పలువురి పరామర్శ**

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వి. రమేష్ కుటుంబాన్ని హన్మకొండ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య, డాక్టర్ బి. చొక్కయ్య, ఎల్కతుర్తి, హన్మకొండ, హుజురాబాద్, చెల్పూర్ ప్రభుత్వ ఆసుపత్రులకు చెందిన వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది పరామర్శించారు. మున్సిపల్ కౌన్సిలర్ పాల కిషన్, డాక్టర్ రామలింగారెడ్డి, ఇమ్మడి బాబు, ఆలేటి రవీందర్, వివిధ పార్టీల నాయకులు, స్నేహితులు పరామర్శించారు.

# గాలిపల్లి హైస్కూల్ క్రీడా మైదానంలో నర్సరీని తొలగించాలి

## - ఈతరంయూత్ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రుల వేడుకోలు

## - తరగతి గదుల్లోకి పాములు, క్రీడలాడేందుకు జంకుతున్న విద్యార్థులు

**సూర్య,ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలం గాలిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో గత కొద్ది సంవత్సరాలుగా ప్రభుత్వం హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటెందుకు నర్సరీని ఏర్పాటు చేసి మొక్కలను పెంచి గ్రామంలో, రహదారి కిఇరువైపుల చెట్లను నాటారు.గత ఏడాది నర్సరీ ఏర్పాటువల్ల విద్యార్థులకు క్రీడలు ఆడుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు విద్యార్థులు,యువకులు ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్తూ,గ్రామ పంచాయతీ గ్రామ సభ దృష్టికి తీసుకురాగా అధికారులు ఈసారికి పూర్తిచేసి మైదానంనుండీ నర్సరీని తొలగించేలా చర్యలు తీసుకుంటామని చెప్పినట్లుగా యూత్ సభ్యులు తెలిపారు. మళ్ళీ 2024-25సంవత్సరం కు గాను మొక్కలను నాటేందుకు గత రెండు రోజుల నుండీ నర్సరీని తొలగిస్తామన్న ప్రాంతంలోనే మరో సారి ఏర్పాట్లు చేస్తున్న తీరు



ను విద్యార్థుల తల్లిదండ్రులు, ఈతరం యూత్ సంఘం అధ్యక్షులు గోవికారి నరేష్,విద్య కమిటీ మాజీ చైర్మన్ సుధగోని శ్రీనివాస్ గౌడ్,యూత్ సభ్యులు అక్కడికి చేరుకుని పరిశీలించి మండల స్థాయి అధికారులకు విజ్ఞప్తి చేశారు.నర్సరీ వుండడం వల్ల చుట్టూ గడ్డి పెరిగి పాములు సంచారిస్తున్నాయని, తరగతి గదుల్లోకి పలు మార్లు వస్తుంటాయని విద్యార్థులు భయందోళన కు గురై పాఠశాల కు వెళ్లలేమని తల్లీ దండ్రులకు చెప్పినట్లు పేరెంట్స్ కమిటీ సమావేశంలో కూడా చర్చించినట్లు చెప్పుకొచ్చారు.గాలిపల్లి గ్రామం క్రీడారంగంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో రాణించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ఘనత వుందని, గత రెండు, మూడు ఏళ్లుగా వ్యాయమ ఉపాధ్యాయులలు క్రీడలపై చొరవ చూపకపోవడం,దానికి తోడు మైదానంలో వాలీబాల్ అడేందుకు ప్రయత్నంలోనే పాములు సంచారంతో అటుగా వెళ్లాలంటే భయమేస్తుందని క్రీడలు మర్చిపోయామని పలువురు యువకులు ఆవేదన వ్యక్తం చేశారు.గత రెండు నెలల క్రితమే 6 వ తరగతి చదువుకుంటూ గ్రామంలో వున్న ప్రభుత్వ బి సి హాస్టల్ లో వుంటున్న నిరుపేద కుటుంబ విద్యార్థి పాము కాటువేయగా చికిత్స పొందుతూ పాఠశాలకు రాలేక పోతున్నాడని గుర్తు చేసుకున్నారు. అధికారులు స్పందించి క్రీడా మైదానంలో ఏర్పాటు చేస్తున్న నర్సరీ ఏర్పాట్లను నిలిపివేసి నిరుపేదల కుటుంబాల విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలకు ఆదరణకు దూరం చేయొద్దని తల్లి దండ్రులు వేడుకుంటున్నారు.

# ప్రమాదంలో మరణించిన కుటుంబానికి న్యాయం చేయాలంటూ రోడ్డుపై బైఠాయించిన బంధువులు

**సూర్య, సిరిసిల్ల టౌన్**



కామారెడ్డి సిరిసిల్ల మార్గమధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గజ సింగవరం గ్రామానికి చెందిన చేల్లా రమేష్ అక్కడికక్కడ మృతి చెందాడు. గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామానికి చెందిన చేల్ల రమేష్ రాత్రి సిరిసిల్లకు వస్తుండగా అటుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీ కొట్టింది.దీంతో రమేష్ అక్కడికక్కడే మృతి చెందగా పోలీసులు సమాచారం తెలుసుకొని విచారణ చేపట్టారు.ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని రాత్రికి రాత్రే పోస్టుమార్టం కోసం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న మృతుని బంధువులు వాహనాన్ని ఢీ కొట్టిన వారితో మాట్లాడడానికి వెళ్లగా స్టేషన్లో వారు లేకపోవడంతో ఆగ్రహించిన బంధువులు శనివారం రోజున సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.రమేష్‌ను చంపిన వారిని తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు.దీంతో కొద్దిసేపు ఉధృత పరిస్థితి నెలకొన్నది చివరికి టౌన్ సిఐ కృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని మృతుని బంధువులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనలు విరవింపజేశారు.

# బిసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీల జిల్లా కార్యదర్శిగా బుర్ర సోము

**సూర్య, బోయినపల్లి**



ఆల్ ఇండియా తెలంగాణ బి.సి,ఎస్.సి,ఎస్.టి, మైనార్టీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రముఖ సోషల్ వర్కర్ తడగొండ గ్రామానికి చెందిన బుర్ర సోము ని కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా నియమించరు.ఆల్ ఇండియా బి.సి, ఎస్.సి,ఎస్.టి, మైనార్టీ సంక్షేమ సంఘం, శాశ్వత తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొత్త విజయభాస్కర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్, కొమరం భీమ్, డా. అబ్దుల్ కలాం ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలోని బి.సి, ఎస్.సి, ఎస్.టి. మైనార్టీలకు నా వంతు సేవలు ఎల్లప్పుడూ అందిస్తానని ఈ సందర్భంగా సోము తెలిపారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ ప్రతిష్టకు రానున్న కేకే

**సూర్య, ముస్తాబాద్**




నామాపూర్ బాలాజీ రైస్ మిల్ మూల మలుపు వద్ద నమాపూర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యములో మహాత్మ జ్యోతిరావు,సావిత్రి బాయి పులే విగ్రహాల ఆవిష్కరణ ఆదివారం రోజు పదకొండు గంటలకు నిర్వహిoచబడును.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిరిసిల్ల నియోజక వర్గ ఇంఛార్జి కేకే మహేందర్ రెడ్డి,వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ వస్తున్నారు.

# కిట్స్ లో పరిశోధన పై వర్క్ షాప్

**సూర్య, హుజురాబాద్ రూరల్**




హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో పరిశోధకులు పరిశోధన అంశము ను ఎంచుకొనుట, నాణ్యమైన వ్యాసములు వ్రాయుట అనే అంశంపై ఒక రోజు వర్క్ షాప్ జరిగింది. ఈ కార్యక్ర మానికి కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ ఈసీఈ విభాగం ప్రొఫెసర్ వి. రాజగోపాల్, అధ్యాపకులకు పలు సూచనలు చేశారు. పరిశోధకుడు తమ పరిశోధనలు మొదలు పెట్టినప్పుడు ఆ అంశంలో ఇంతకు ముందు జరిగిన పరిశోధనలను కూలంకషంగా తెలుసుకోవాలని, ఇంతకుముందు పరిశోధకులు చేసిన ప్రయోగాలను, ఫలితాలను విశ్లేషించాలని అన్నారు. ఒక పరిశోధన అనేది నిరంతర కార్యక్రమం, పరిశోధనకు ఇంతకు ముందు రాసిన వ్యాసాలను చదవడం, వాటి నుండి ముఖ్య అంశాలను నేర్చుకోవడం, ఈ అంశాలను ఒక క్రమ పద్ధతిలో పేర్చి ఈ అంశము మీద ఇంకా ఏదైనా పరిశోధన మిగిలి ఉన్నదా అనే అంశాన్ని కనుక్కుంటే ఒక అభ్యర్థి యొక్క పరిశోధన పూర్తి అయినట్టేనని రాజగోపాల్ అన్నారు. ప్రయోగాలు చేసేటప్పుడు ప్రమాణాలను పాటించాలని, ఉత్తమ పరిశోధనా కేంద్రాల వద్దనే ప్రయోగాలు చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్, రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ సెల్ డీన్, ఏఐఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ కే. ప్రవీణ్ కుమార్ రావు, ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ డీన్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎం.వి సతీష్ కుమార్, ఫ్యాకల్టీ ఇంచార్జీ డాక్టర్ డి. వేణుగోపాల్ పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలపై కళాకారుల కళయాత్ర

**సూర్య, ముస్తాబాద్**



తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీలపై తెలంగాణ సాంస్కృతిక సారథి రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకారులు 19 రోజుల పాటు చేపట్టిన కళాయత్ర కార్యక్రమాన్ని ముస్తాబాద్ మండల కేంద్రములో ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలలో భాగంగా ఉచిత పథకాలు, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,యువతకు 56 వేల ఉద్యోగ ఉపాధి అవకశాలు,గృహ జ్యోతి పథకం కింద పేదలకు 200 యూనిట్స్ కరెంట్, 500రూ లకే సిలిండర్,ఆరోగ్య శ్రీ కార్డు కింద 10 లక్షల రూపాయల భీమా, రైతులకు 2లక్షల రుణమాఫీ మహిళలకు వడ్డీలేని రుణాలు, ఇవ్వడం జరిగిందనీ,ఈ సందర్భంగా కళాకారులు తెలియజేశారు.మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆర్థిక సహాయం అందించడం జరిగిందనీ.ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే ఆరు గ్యారంటీ ల ను విజయవంతంగా పూర్తి చేసినా సందర్భంగా ప్రభుత్వ విజయాలపై ప్రజాపాలన కార్యక్రమంపై జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులు కళయాత్ర కార్యక్రమం పోతూగల్, అవునూర్ గ్రామాల్లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమములో తెలంగాణ రాజన్న సిరిసిల్ల సాంస్కృతిక సారథి కళబృందం లీడర్ ఎడమల శ్రీధర్ రెడ్డి,కళకారులు పొత్తూరి రాజు,శ్రీరాముల రామచంద్రం,గడ్డం దేవయ్య, గడ్డం శ్రీనివాస్, వంతడుపుల గణేష్,గుగ్గిళ్ళ పర్శారాములు, పూడూరు సంజీవ్, వంతడుపుల ఝాన్సి,లావణ్య,కిన్నెర,శ్రీలత,అనుముల శిరీష,ఆయా గ్రామాల ప్రజలు,పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణం రాంనగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వీణవంక మండలం ఎల్బకా గ్రామానికి చెందిన రాఘవేందర్ రెడ్డి (28) మృతి చెందాడు. శుక్రవారం రాత్రి 11 గంటలకు సమయంలో కరీంనగర్ మార్క్ఫెడ్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ప్రమాద స్థలంలోనే మృతి చెందారు.కరీంనగర్ రెండవ పట్టణం పోలీసులు మృత దేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కల్వచర్ల మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అసం తిరుపతి అక్క సుద్దాల పద్మ మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకులు జక్కు రాకేష్‌తో కలిసి ఆయన మృతురాలి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట స్థానిక మండల బీఆర్ఎస్ అధ్యక్షులు శంకేష్ రవీందర్,నాయకులు పూదరి సత్యనారాయణ గౌడ్, కాపుర బోయిన భాస్కర్, మేడ గోని రాజన్న, మట్ట బైరెడ్డి, సైన్ల సత్యం, జాపతి శేఖర్, ఆసం రాము తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

**సూర్య మంథని రూరల్**

రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మంథని మండలం గాజులపల్లి కేంద్రాన్ని సంఘ డైరెక్టర్ ఆకుల రాజబాపు,గుమ్నూరు కేంద్రాన్ని డైరెక్టర్ లెక్కల కిషన్ రెడ్డి,ఒక్కేపూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, సన్న వడ్లకు రూ.500 బోనస్ చెల్లింపు చేయడం తమ ప్రభుత్వం రైతులకు ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమన్నారు.ఐటి,పరిశ్రమలు,శాసన సభ



వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా తగు చర్యలు చేపడుతున్నామన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలిస్తూ వెనువెంటనే ట్యాబ్ లో రైతువారి ధాన్యం, ట్రాన్స్పోర్ట్ వివరాలు నమోదు చేసి రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూస్తున్నామన్నారు.సన్న వడ్లకు బోనస్ చెల్లింపు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులకు రైతుల పక్షాన ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో సంఘ డైరెక్టర్ కొత్త శ్రీనివాస్,ఉడుత మాధవి-పర్వతాల్ యాదవ్, మున్సిపల్ చైర్పర్సన్ పెండ్రి రమ-సురేష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి,మాజీ ఎంపిపి కొండ శంకర్,నాయకులు పర్వవేన మోహన్,వేల్పుల రాజు,తొగరి ఓదెలు, ఇనుపల్లి శ్రీనివాస్,దాదిక్రాంతి,పొనగంటి రమేష్, ఎరుకల నరేష్ రైతులు,సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 27న కరీంనగర్ నుండి వేములవాడ వరకు ఉద్యమకారుల మహా పాదయాత్ర

**- కాంగ్రెస్ ప్రభుత్వం పైన తెలంగాణ ఉద్యమకారుల ఆశలు**

**- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్**

**సూర్య-పెద్దపెల్లి రూరల్**

కరీంనగర్ పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద నుండి ఈ నెల 27 ఉదయం 11 గంటలకు ప్రారంభమై వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వరకు మహా పాదయాత్ర కొనసాగి స్వామి వారికి మొక్కులు సమర్పించడం జరుగుతుందని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ ,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ తెలిపారు. పెద్దపల్లి మండల పరిషత్ కార్యాలయం ముందు అమరవీరుల స్థూపం దగ్గర విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న జరిగే తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్ప మహా పాదయాత్రను విజయ



వంతం చేయాలని, తెలంగాణ ఉద్యమకారులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు, రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణల నేతృత్వంలో ఉద్యమకారుల సంక్షేమాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఉద్యమ నాయకుడు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఇటీవలే ముఖ్యమంత్రి కి లేఖ రాసారని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న పొన్నం ప్రభాకర్కి ఉద్యమకారుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దబ్బెట చంద్రశేఖర, పోతు జోతి రెడ్డి, పిడుగు కృష్ణ, తదూరి శ్రీమాన్, కందుల సదాశివ, బింగి రాజు, లలిత దాగూర్, కర్నాటి సీతక్క, అక్క పాక లక్ష్మి, కళావతి, హరిత, బూర్ల ధనంజయ్, మారం మల్లేశం, గట్టు సమ్మయ్య, పెంచల మల్లయ్య, భాస్కర్, శ్రీనివాస్, తిరుపతి, వీరేశం, రౌతు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనం పంచారయిందా... భయపడకండి నేనున్నా..

**- పెద్దపల్లి-మంథని మధ్య వాహనం పంచారయితే కాల్ చేయండి**

**- క్షణాల్లో వాహనంతో వచ్చేస్తా**

**సూర్య, సెంటినరీ కాలనీ**

పెద్దపల్లి-మంథని ప్రధాన రహదారిలో ఏ వాహనమైన రోడ్డుపైన పంచర్ అయితే ఇక నుండి చింతించ చవల్సిన అవసరం లేదు. పెద్దపల్లి-మంథని మధ్య



రోడ్డుపైన ఏ వాహనమైన పంచర్ అయితే ఫోన్ కాల్ కొడితే చాలు మైహూ నా అంటూ ప్రత్యక్షమైతాడు. వివరాల్లోకి వెళితే కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద అజ్జు టైర్ వర్క్స్ ఓనర్ అజ్జు ఒక ట్రాలీలో ఆయిల్ ఇంజన్ తో పాటు ఎయిర్ ట్యాంక్ బిగించుకొని వాహనం పంచర్ పోతికి వెళ్లి అట్టి వాహనానికి పంచర్ చేసి దానిలో గాలి నింపి టైర్ వాహనానికి బిగిస్తాడు. ఎవరి వాహనమైన ఈ ప్రధాన రహదారిలో పంచర్ అయితే 99493 05651 మొబైల్ పంచర్ వ్యాన్ ద్వారా వచ్చి బాగు చేయడం ఆయన వృత్తి. అలాగే మొబైల్ పంచర్ వాహనం అందుబాటులో ఉంటుందని అజ్జు తెలిపారు.

## మంత్రి ఆదేశాలతో రూ. లక్ష ఎల్ఓసి మంజూరు

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్ర ఐటి & పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన అనవేని సంధ్యకి రూ. లక్ష ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. రామగిరి



మండలం బేగంపేట గ్రామానికి చెందిన అనవేని సంధ్య గారికి వైద్య అనారోగ్య చికిత్సతో నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్య సంబంధిత చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి లక్ష ఎల్ఓసి మంజూరు చేయించి మంత్రి ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. మంత్రి శ్రీధర్ బాబుకి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నవంబర్ 25కు వాయిదా

**- జిల్లా ఇంచార్జి పౌర సంబంధాల అధికారి బి. జగన్**

**సూర్య, మంథని**

మంథని ప్రాంతంలో నవంబర్ 24న జరగాల్సిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నవంబర్ 25కు వాయిదా పడిందని జిల్లా ఇంఛార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా నవంబర్ 24న మంథనిలో జరగాల్సిన ప్రజా ప్రభుత్వం పిలిచింది కార్యక్రమం నవంబర్ 25కు వాయిదా పడిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నవంబర్ 25న మంథని శివ కిరణ్ గార్డెన్స్ లో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రజా ప్రతినిధులు హాజరు అవుతారని, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఇంఛార్జి పౌర సంబంధాల అధికారి బి. జగన్ ప్రకటనలో పేర్కొన్నారు.

## మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలోని లొంక కేసారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కారుపాకల స్వరూప కుటుంబానికి రామగిరి సేవా



సమితి సభ్యుల సహకారంతో వారి కుటుంబ సభ్యులు కారుపాకల కిరణ్ రాయమల్లమ్మలకు బెల్లం శ్రీనివాస్ -జ్యోతి, శివ రైస్ మిల్ శేఖర్ మరియు రామగిరి సేవా సమితి సభ్యుల సహకారంతో 50 కేజీల బియ్యం మరియు రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో రామగిరి సేవా సమితి సభ్యులు గంట వెంకటరమణారెడ్డి, వేము కనకయ్య, కోయ్యడ పరుశరామ్, కొప్పుల సునీల్, కుడిది వేణు, తోట శంకర్, మామిడి హరీష్, రొద్ద వైకుంఠం, పాలితం సత్యనారాయణ, కాట వినయ్, బూరుగు రాజ గోపాల్ గౌడ్, డాక్టర్ జగన్, కాటన్ స్వాతి - సాగర్, రంగు శంకరయ్య, మెట్టు ప్రభాకర్, ఎండి సుభాన్, వీరగోని శ్యామల బొంకూరి నర్సమ్మ, ఎండి. జావేద్ పాల్గొన్నారు.

## సర్వే వివరాలు ఆన్ లైన్ ప్రక్రియ షురూ

**సూర్య జూలపల్లి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుల రాజకీయ, సామాజిక, ఆర్థిక సర్వే వివరాలను శనివారం మండల కేంద్రం లోని ఎంపీడీవో



కార్యాలయంలో ఆన్ లైన్లో నమోదు చేస్తుండడంతో ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని ఎంపీడీవో పద్మజ, ఎంపీఓ అనిల్ రెడ్డి ఆపరేటర్లకు సూచించారు. మండలంలో మొత్తం 10,375 కుటుంబాలను ఎన్యుమరేటర్లు గుర్తించారు. మండలంలో 13 గ్రామ పంచాయతీలకుగాను 79 మంది ఎన్యుమరేటర్ బ్లాకులను ఏర్పాటు చేశారు. 79మంది ఎన్యుమరేటర్లు,7 మంది సూపర్వైజ ర్లను నియమించారు. ఒక్కొక్క ఎన్యుమరేటరుకు సుమారు 90 నుండి150 కుటుంబాల వరకు 75 ప్రశ్నలతో సర్వే చేయించారు. ఈ సర్వేలో కుటుం బానికి సంబంధించిన పూర్తి వివరాలను ఎన్యుమరైటర్లు సేకరించారు.నేటి వరకు 10,000ల ఇళ్లకు వెళ్లి 97 శాతం సర్వే పూర్తి చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. వచ్చే శుక్రవారంలోగా సర్వే పూర్తి చేయాల్సి ఉన్నం దున 100 శాతం పూర్తవుతుందని అధికారులు తెలిపారు. ఆపరేటర్లు చంద్రశేఖర్, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ను కలిసిన ఏఎంసీ నూతన పాలకవర్గం

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని శుక్రవారం ప్రకటించగా శనివారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫలాలను ప్రతి రైతుకు అందేలా, రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి,మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్లో బీజేపీ విజయోత్సవ సంబరాలు

**సూర్య ముస్తాబాద్**

మహారాష్ట్రలో నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా ముస్తాబాద్ మండల కేంద్రములో



భాజపా మండల అధ్యక్షులు మెరుగు అంజాగౌడ్ ఆధ్వర్యములో బీజేపీ నాయకులు స్వీట్లు, పంపిణీ చేసి, విజయోత్సవ సంబరాలు నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమములో పార్టీ నాయకులు బాధ నరేష్, సంతోష్ రెడ్డి, వరి వెంకటేష్, సొల్ల క్రాంతి, శంకర్, కోల కృష్ణ,చికోటి మహేష్, కార్తీక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సమాచారం ఇవ్వని ఎంపిడివోపై కలెక్టర్కు ఫిర్యాదు చేస్తా

**- మాజీ ఎంపిపి నాంపల్లి లింబాద్రి**

**సూర్య-కథలాపూర్**



అడిగిన దానికి సమాచారం ఇవ్వని ఎంపిడిఓ శంకర్ పై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తానని శని వారం మాజీ ఎంపిపి నాంపల్లి లింబాద్రి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం కింద సిరికొండ గ్రామానికి చెందిన శాశ్వత ఆధార్ కేంద్రంను దాని నిర్వాహ కుడు తన స్వంత ఇంటి నుండి రాత్రికి రాత్రే గ్రామ పంచాయితీ భవనం లోకి ఎందుకు మార్చవలసి వచ్చిందని అన్నారు. నేను కలెక్టర్కు ఫిర్యాదు ఇచ్చినా రోజు రాత్రి ఆధార్ కేంద్రంను ఎందుకు మార్చాల్సి వచ్చిందని తేదీ 19న ఎంపిడిఓ ఫిర్యాదు చేశానని, 28 గంటల్లో సమాచారం ఇస్తానని నాలుగు రోజులైనా ఇవ్వడం లేదని, ఎంపిడివో, ఎంపివోలు పంచాయతి కార్యదర్శిని, ఆధార్ కేంద్రం నిర్వాహకున్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. 21 తేదీన మండల పరిషద్ కార్యాలయం ముందు ఒక రోజు నిరసన చేపట్టిన ఎంపిడిఓ, ఎంపిఓ పట్టించుకోలేదని అన్నారు. నేను ఇచ్చిన పిర్యాదుకు శనివారం సాయంత్రం నాలుగు గంటలకు అడిగిన దానికి పూర్తి సమాచారం ఇస్తానని ఇవ్వలేదని, పైగా నన్ను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, వీరిపై సోమవారం జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తానని చెప్పారు.

# ఓటరు నమోదుకు గడువు పెంపు

**- నవంబర్ 23 నుండి డిసెంబర్ 09 వరకు అవకాశం**
**- ప్రతి పట్టభద్రుడు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలి**
**- ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్‌నరేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పరిధిలోని ఓటు నమోదు చేసుకొనిమరియు, వివిధ కారణాలతో తిరస్కరణ కు గురైన పట్టభద్రులకు ఎన్నికల కమీషన్ మరో అవకాశం కల్పించిందని ప్రతి ఒక్క పట్టభద్రుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. కరీంనగర్ పట్టణంలో పలువురు పట్టభద్రులను కలసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి పట్టభద్రుడు అల్ఫోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మిస్డ్ కాల్ క్యాంపియన్ అవకాశాన్ని ఉపయోగించుకొని ఓటరు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. తాము కేటాయించిన నంబర్ 9240021444 కు మిస్డ్ కాల్ చేసినట్లయితే తమ సిబ్బంది అందుబాటులోకి వచ్చి ఓటు నమోదుకు సహకరిస్తారని వెల్లడించారు. ఓటరు నమోదుకుఒక కలర్ ఫోటో తో పాటు, ఆన్ లైన్ ఒరిజినల్ డిగ్రీ మెమోను అప్ లోడ్ చెయ్యాలని పేర్కొన్నారు. గడువు పొడిగించిన రాష్ట్ర ఎన్నికల కమీషన్‌కు ధన్యవాదములు తెలుపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రంథాలయాలల్లో ప్రభుత్వం తరుపున ఉచితంగా మధ్యాహ్నం భోజనంతో పాటు మహి ళలకు, పురు షులకు వేర్వేరు రీడింగ్ రూమ్ లు ఏర్పాటు చేసే విధంగా తన మేనిఫెస్టో లో పెట్టు కున్నట్లు వెల్లడించారు. ఓటు నమోదు చేసుకొని వారి కోసం నవంబర్ 23 నుండి డిసెంబర్ 9 వరకు ఎన్నికల కమిషన్ మరో అవకాశం కల్పించిందని ప్రతి ఒక్కరూ తమ ఓటు



నమోదు చేసుకొని రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిం చాలని కోరారు. తెలంగాణ విద్యారంగంలో అల్ఫోర్స్ సంస్థలను స్థాపించి క్రమశిక్షణ విలు వలతో కూడిన విద్యను అందిస్తూ లక్షలాది మంది విద్యార్థులను డాక్టర్లుగా, ఇంజనీర్లుగా భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది తనకంటూ ఒక బ్రాండ్ ఇమేజ్‌ను దక్కించుకున్నామని స్పష్టం చేసారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు విద్యారంగ సమస్యలపై అవగాహన ఉన్న తనను మొదటి ప్రాధాన్యత ఓటుతో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజీల యాజమాన్యాలకు ఫీజు రియంబర్స్ మెంట్ చేతికి అందకపోవడంతో ఆర్థిక ఇబ్బందుల్లో కూరకపోయారని వారి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటానని నరేందర్ రెడ్డి ప్రకటించారు. డిగ్రీ, పీజీ కాలేజీల నిర్వాహకుల పరిస్థితిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఫీజు రియంబర్స్ మెంటు బకాయిలు వీలైనంత త్వరగా మంజూరు చేసేందుకు తనవంతు బాధ్యతగా తీసుకుంటానన్నారు.బకాయిల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల సమస్యలను లేవనెత్తి పట్టభద్రుల గొంతుకనవుతానని వెల్లడించారు.నిరుద్యోగుల అండగా ఉంటానని పెద్దల సభలో చట్టాల రూపకల్పనలో ముందుంటానని నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రథమ కర్తవ్యం కృషి చేస్తానని అన్నారు..నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. తెలంగాణా లో ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిం చేలా చొరవ చూపుతామని, వివిధ రంగాల్లో పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీల సమస్యలను సిఎం రేవంత్రెడ్డి దృష్టికి తీసు కెళ్లినట్లు ఆయన తెలిపారు. ఇటీవలి కాలంలో నియామక నా మైన ఉద్యోగులు కోరుకుంటున్న OPS పథకానికి కార్యాచరణ రూపొందించేలా కృషి చేస్తానని తెలిపారు..విద్యారంగ సమస్యల పరిష్కారంతో పాటు నిరుద్యోగుల సమస్యల పరిష్కారం చేయాలనే ధృడసంకల్పంతో ఎ మ్మెల్సీగా పోటీ చేస్తున్నట్లు, వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

## శ్రీ చైతన్య కళాశాలలో ముగిసిన 63వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలు

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాలలో శనివారం రోజున 63వ జాతీయ వారోత్సవాల ముగింపు కొనసాగింది. కళాశాలలో వివిధ తరగతుల విద్యార్థులు వివిధ రాష్ట్రాలను ప్రతిబింబచేస్తూ ఏర్పాటు చేసుకున్న వేషధారణలో వంటకాలతో జరిగిన ఫుడ్ ఫేస్ట్ అందరిని




ఆకట్టుకోవడంతో పాటు ఆయ రాష్ట్ర ఔన్నత్యాన్ని గొప్ప తనాన్ని విశ్లేషించేలా ఉందని కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్ర మంలో కళాశాల డైరెక్టర్ నరేందర్ రెడ్డి ప్రతిభ చూపిన ఉత్తమంగా ప్రదర్శించిన తరగతుల విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వారో త్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ రకా లైన రంగాలలో నిర్వహించిన పోటీలలో గెలు పొందిన విద్యార్థులకు బహుమతులను కళాశాల చైర్మన్ రమేష్ రెడ్డి అందిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామ నర్సింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో నూతన ప్రతిభ పాటాలను వెలికితీసే విధంగా ఏర్పాటు చేసిన వివిధ పోటీలలో విద్యార్థులు ఉత్సా హంగా పాల్గొనడం జరిగిందని తెలిపారు ఈ ముగింపు ఉత్సవాలలో కళాశాల ఆచార్యులు పి అప్పారావు, హెచ్ ఓ డి లు రవీందర్ రెడ్డి,చంద్రమౌళి రాంప్రసాద్ అలాగే అధ్యాపకులు మీడియా ఇంచార్జ్ రమేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మల్యాలలో బిజెపి శ్రేణులు సంబరాలు

**సూర్య మల్యాల**



మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి కూటమి మహా యుతి విజయం సాధించడం పట్ల శనివారం బీజేపీ శ్రేణులు మల్యాల కేంద్రం అంగడి బజార్లో టపాకాయలు కాల్చి మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో మహారాష్ట్ర లో ఘనవిజయం సాధించిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఓ బి సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్ బిజెపి నాయకులు గాజుల మల్లేశం పిల్లి రాజశేఖర్ జనగం రాములు అంకం చందు నక్క ఆనందం జవ్వాజి రాజశేఖర్ గుర్రం శ్రీధర్ గంగ స్వామి శ్రీనివాస్ మహేష్ మధు గంగాధర్ మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్ సురక్ష సమితి నాయకుల సంబరాలు

**సూర్య జగిత్యాల**



మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ కూటమి మహాయుతి విజయం పట్ల భారత్ సురక్ష సమితి నాయకులు జగిత్యాలలో టాపసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మహారాష్ట్ర లో ఘనవిజయం సాధించిందని అత్యధిక మెజార్టీతో బిజెపి అభ్యర్థులను గెలిపించినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు, పుప్పాల సత్యనారాయన, జిల్లా ప్రధానకార్యదర్శి అక్కినపెల్లి కాశీనాదం, చీటీ శేఖర్ రావు, బాషెట్టి ప్రభాకర్, నరెందులూ శ్రీనివాస్, వేముల దేవరజం,ఎడమల వెంకట్ రెడ్డి, చిట్ల గంగాధర్, బండారి మల్లికార్జున్, కొత్తకొండ భలన్న, సంపత్ రావు గంగారాం, మ్యాడంపెల్లి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఫైర్ స్టేషన్‌ను సందర్శించిన శిశుమందిర్ విద్యార్థులు

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని శ్రీ సర స్వతి శిశు మందిర్ విద్యార్థి ని విద్యార్థులు శనివారం ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా మెట్టుపల్లి పట్టణంలోని ఫైర్ స్టేషన్‌ని సందర్శించడం జరిగింది. విద్యార్థులు మొద టగా ఫైర్ స్టేషన్ యొక్క అధికార యంత్రాంగాన్ని కలిసి ఫైర్ ఇంజన్ వాహనం యొక్క ప్రత్యేకతను, వారి విధులను అత్యవసర పరిస్థితుల్లో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, మంటలను ఆర్పడానికి ఉపయోగించే పరికరాలను ఎలా వాడాలి, ధైర్యంతో ఎలా పోరాడాలి అనే విషయాల పైన విద్యార్థులకు వివరించడం జరిగింది. అలాగే ముఖ్యంగా వ్యవసాయ భూములు కానీ మామిడి తోటలలో గాని అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, గృహాలలో జరిగే షార్ట్ సర్క్యూట్ జరిగే అగ్ని ప్రమాదాల నివారణకు చేపట్టే తక్షణ చర్యలను విద్యార్థులకు వివరించడం జరిగింది.విద్యార్థులు అన్నిటిని సందర్శించిన తర్వాత వారికి వచ్చిన సందేహాలను అన్నింటికీ ఫైర్ సేఫ్టీ అధికారులు సమాధానాలు చెప్పడం జరిగింది.ఫైర్ స్టేషన్‌ను సందర్శించడం వలన ఈరోజు మాకు ఎన్నో కొత్త విషయాలు తెలిశాయని, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మనము ఏ విధంగా వెంటనే సహాయక చర్యలకు సిద్ధంగా ఉండడానికి ఫైర్ సేఫ్టీ అధికారుల సలహాలు, అత్యవసర పరిస్థితులలో ఫైర్ ఎక్స్టింగిషర్‌ను ఏవిధంగా వాడాలి వాటిని ఎలా వినియోగించాలి ప్రాక్టికల్‌గా చూపించడం నిజంగా ఒక గొప్ప అనుభూతి అని విద్యార్థులు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యాపక బృందం జగన్, మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపు వెంకటేష్‌లు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పు బీఆర్ఎస్‌కు చెంపపెట్టు

**- సీనియర్ నాయకులు దండి రవీందర్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



గతంలో కాంగ్రెస్ పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ పార్టీలోకి తీసుకుని ఇబ్బందులకు గురి చేసి, ప్రస్తుతం పార్టీ మారిన ఎమ్మెల్యేలను బర్త రఫ్ చేయాలనడం బీఆర్ఎస్ పార్టీకి హైకోర్టు ఇచ్చిన తీర్పు చెంపపెట్టని కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, దండి రవీందర్ అన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత పదేండ్ల కాలంలో చేయని అభివద్ధిని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో జరగడం సంతోషకర మన్నారు. అప్పుల్లోకి తెచ్చిన రాష్ట్ర పాలనను గాడిలో పెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఎన్నోపాట్లు పడుతున్నారని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, ప్రజా పాల నతో ముందుకు సాగుతున్న బడుగు బలహీనర్గాల పార్టీ, ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు.

## రూ.17.14 కోట్లతో మానకొండూర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకటనలో తెలుపుతు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీ) కింద 17.14 కోట్ల రూపాయల అంచనాలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు ఆయా జిల్లా కలెక్టర్ లకు ప్రతిపాదనలు అందజేసినట్టు ఆయన పేర్కొన్నారు.మానకొండూర్ మండలానికి 3.02 కోట్ల రూపాయలు, శంకరపట్నం మండలానికి 3 కోట్లు,తిమ్మాపూర్ మండలానికి మూడు కోట్లు, గన్నేరువరం మండలానికి 2.21 కోట్లు, బెజ్జంకి మండలానికి 2.87 కోట్లు, ఇల్లంతకుంట మండలానికి 3.04 కోట్ల రూపాయల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపినట్టు ఎమ్మెల్యే వివరించారు. పాలనాపరమైన అనుమతులు మంజూరు కాగానే ఆయా మండలాల్లో పనులను వచ్చే వారంలో చేపడతామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీలలో పంచాయతీ భవనాలు, అంగన్ వాడీ కేంద్రాలకు భవనాలు నిర్మించడంతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్లు, ప్రహరీ గోడల నిర్మాణం చేపడతామన్నారు. అంతేకాకుండా రవాణా సౌకర్యాలు మెరుగుపర్చడం కోసం గ్రామాల్లో అంతర్గతంగా సీసీ రోడ్లు నిర్మిస్తామని ఆయన తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

## - ఫుడ్ సేఫ్టీ పై సమీక్షలో జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

పాఠశాల విద్యార్థులకు హాస్టల్లో వడ్డించే ఆహార పదార్థాలలో నాణ్యత ఉండాలని, ఎటువంటి పొరపాట్లు చేయకుండా ప్రభుత్వం ద్వారా నిర్దేశించిన ఆహార పదార్థాలను వడ్డించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో పాఠశాల విద్యార్థులకు ఫుడ్ సేఫ్టీ పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కోఆర్డినేషన్ రెస్పాన్స్ ఇన్సిడెంట్ పై జగిత్యాల జిల్లాలో ప్రతి పాఠశాలలో ఆహార పదార్థాల నాణ్యత, వారికి ప్రతిరోజు వడ్డించే ఆహార పదార్థాలపై ప్రతి పాఠశాల లో ఆహారం



నాణ్యతగా ఉండేలా కమిటీలను, సంబంధిత పాఠశాల విద్యార్థులకు హాస్టల్లో వడ్డించే ఆహార పదార్థాలపై నాణ్యత ఉండాలని ఎటువంటి పొరపాట్లు చేయకుండా ప్రభుత్వం ద్వారా నిర్దేశించిన ఆహార పదార్థాలను వడ్డించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో, రెసిడెన్షియల్ స్కూల్లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని పురుగులు పట్టిన బియ్యాన్ని కాకుండా నాణ్యతమైన బియ్యాన్ని, ముడి సరుకులు నాణ్యమైనవి అందించాలని వాటిని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ప్రతి రెసిడెన్షియల్ స్కూల్లో ఫుడ్ సేఫ్టీ కమిటీ టేస్ట్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో ఫుడ్ పాయిజన్ కేసులు జిల్లాలో జరగ కుండా కావాల్సినన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బిఎస్.లత , గౌతమ్ రెడ్డి, జిల్లా బిసి ఎస్సి వెల్ఫేర్ అధికారులు , ఆర్డీఓలు మధు సుధను, జీవాకర్ రెడ్డి , శ్రీనివాస్, డి ఆర్ డి ఓ రఘువరన్, జిల్లా సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

## - గర్భిణీల్లో రక్తహీనత నివారించాలి

## - వైద్యాధికారుల సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం వైద్యశాఖ అధికారులు, మెడికల్ ఆఫీసర్లతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొత్తం ప్రసవాల్లో 20 శాతం ప్రసవాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగేలా చూడాలని అన్నారు. గర్భిణీ అయినప్పటి నుంచి వారిపట్ల వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. గర్భిణీలకు సాధారణ ప్రసవంపై నమ్మకం కలిగేలా కౌన్సిలింగ్



నిర్వహించాలని అన్నారు. 100 శాతం గర్భిణీల రిజిస్ట్రేషన్లు నమోదు చేయాలని, వారికి చేస్తున్న వైద్య పరీక్షలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. హిమోగ్లోబిన్ పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించి గర్భిణీకి తగిన మోతాదులో మందులు అందజేసి రక్తహీనత నివారించాలని అన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలను తప్పకుండా పాటించేలా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. ఆర్ఎంపి క్లినిక్ లను రెండు నెలలకు ఒకసారి సందర్శించాలని తెలిపారు. ఆర్ఎంపిలు వారికి అనుమతి ఉన్నవేరకు మాత్రమే వైద్యం చేయాలన్నారు. ఆశాలు, ఏఎన్ఎంలు గర్భిణీలకు సంబంధించిన ఎల్ఎంపి సర్వేను పకడ్బందీగా చేయాలని, వైద్యశాఖ నుండి ఒక ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ సర్వే తీరును సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, అడిషనల్ డీఎంహెచ్ఓ సుజాత, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, డిటీసీవో రవీందర్, డిఐఓ సాజిదా, ఉమశ్రీ పాల్గొన్నారు.

# ఘనంగా సత్యసాయిబాబా జయంతి

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట సత్య సాయి మందిరంలో భగవాన్ సత్య సాయి బాబా 99 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో భాగంగా ఉదయం నుండి ఓంకారము, సుప్రభాతము, నగర సంకీర్తన ఆ తదనంతరం పతాకా విష్కరణ జరిగింది . స్థానిక బస్టాండ్ లో అందరికీ అల్పాహారం అందజేయడం జరిగింది. రుద్ర పారాయణము,అభిషేకము, భజన హారతి తర్వాత,800 మంది భక్తులకు స్వామివారి అమృత ఆహారం వితరణ చేశారు జన్మదిన వేడుకల సందర్భంగా 150 మంది జమ్మికుంట మున్సిపల్ కార్మికులకు చెద్దర్లు, స్వామి వారి ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్మికుల సేవలను గుర్తించి వారికి చిరు కానుకలను సత్య సాయి సంస్థ అందజేయడం చాలా అభినందనీయం అని కొనియాడారు సాయంత్రం క సంగీత విభావరి, భజన, బాలవికాస్ పిల్లల చేత కూచిపూడి నృత్యాలు ఆ తర్వాత డోలారోహణము స్వామివారి సందేశము, హారతి తదనంతరం ప్రసాద వితరణతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ గన్ను సతీష్ ,డాక్టర్ సత్యం సావిత్రి , చందా విశ్వనాథం పారిజాతం గన్ను ఉపేందర్ శోభారాణి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**సూర్య గంభీరావుపేట**



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని రాజేశ్వరరావు గ్రామ శివారులో శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన కథనం మేరకు.. రాజేశ్వరరావు కాలనీకి చెందిన చల్ల రమేష్ (33) రాత్రి పొలం వద్దకు వెళ్లి వస్తానని వెళ్లి తిరిగి వస్తుండగా దుర్గమ్మ ఆలయ సమీపాన ప్రధాన రహదారిపై సిరిసిల్ల వైపు నుండి వస్తున్న బిక్కనూరు గ్రామానికి చెందిన సందీప్ ద్విచక్ర వాహనం ఒకదానికొకటి రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనగా రమేష్ కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎల్ శ్రీకాంత్ తెలిపారు.

# మహారాష్ట్ర గెలుపుపై కరీంనగర్లో బీజేపీ శ్రేణుల సంబరాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మహారాష్ట్రలో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించడం పట్ల శనివారం రోజున కరీంనగర్ బిజెపి జిల్లా శాఖ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో భారీ సంబరాలు నిర్వహించింది. డప్పు లు వాయించి, టపాసులు పేల్చి , స్వీట్లు పంపిణీ చేసింది. ఇట్టి సంబరాల్లో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ యావత్ దేశం మహారాష్ట్ర ఎన్నికల వైపు చూసిందని , ఉత్కంఠ పోరులో మరాఠా ప్రజలంతా మోడీ ఎన్డీఏ ప్రభుత్వం పైనే విశ్వాసముంచి ఘనవిజయాన్ని అందించిన ందుకు కరీంనగర్ బిజెపి జిల్లా శాఖ పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ కూటమి తప్పుడు ప్రచారాలు, కుల, మత రాజకీయాలను మహారాష్ట్ర ప్రజలు తిప్పి కొట్టారని , ఈ ఫలితాలు కాంగ్రెస్ కూటమికి చెంపపెట్టు లాంటివన్నారు. ముఖ్యంగా మారాట ప్రజలు కులగనను వ్యతిరేకించారని , ప్రధాని మోడీ ఇచ్చిన ఏక్ హై తో సేఫ్ హై నినాదాన్ని విజయవంతం చేశారని తెలిపారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయిందని, కేవలం ఉచిత పథకాలు, అడ్డగోలు హామీలతో ప్రజలను నమ్మించి మోసం చేసి తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలో మాత్రమే రాజ్యమేలుతు ందన్నారు. అధికారం కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి రాష్ట్రాలను దివాలా తీయిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఎన్డీఏ ప్రభుత్వ గ్రాఫ్ పెరిగిందని , ప్రజలంతా మోడీ ప్రభుత్వంపై విశ్వాసం నమ్మకంతో ఉన్నారని తెలిపారు. ఇట్టి సంబరాల్లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, కార్పొరేటర్లు పెద్దపెల్లి జితేందర్ , కొలగాని శ్రీనివాస్, పవన్ , బండ రమణారెడ్డి మీడియా కన్వీనర్ కటకం లోకేష్ , బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి సంపత్ , సత్యనారా యణ రెడ్డి, ఏన్నం ప్రకాష్ , రాజిరెడ్డి , మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, బందారు గాయత్రి, శిల్ప వేదం, వరాల జ్యోతి , పుప్పాల రఘు, శ్రీనివాస్ , ప్రవీణ్ రెడ్డి, సుధాకర్, లడ్డు ముందడ, రాజు, శివానందం, మొండన్న తదితరులు పాల్గొన్నారు.



## రామగుండం కమిషనరేట్‌లో

# మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్

**సూర్య-గోదావరిఖని:**

భారతీయ నాగరిక్ సురక్ష సంహిత చట్టం (144) 163 సెక్షన్ అమలులో ఉన్న సందర్భం, శాంతి భద్రతల నేపథ్యంలో పోలీసులు ఏ విధంగా స్పందించాలి, అక్రమ జన సమూహాలను ఏ విధంగా చెదరగొట్టాలి అనే అంశంలో భాగంగా రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఇక్కడి పోలీస్ కమీషనరేట్ పరేడ్ గ్రౌండ్ లో ఏఆర్ ఏసిపి సుందర్ రావు ఆధ్వర్యంలో శనివారం గోదావరిఖని, పెద్దపల్లి సబ్ డివిజన్ సివిల్, ఎఆర్ పోలీసులకు మాబ్ ఆపరేషన్-మాక్ డ్రిల్ ప్రాక్టీస్ నిర్వహించారు. ప్రజల, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తూ విధ్వంసానికి పాల్పడుతున్న సందర్భాల్లో సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ, జన సమూహాలను నియంత్రించి శాంతిభద్రతలను ఎలా నియంత్రించాలన్న వాటిపై మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ప్రాక్టీస్ ముఖ్య ఉద్దేశాన్ని సిబ్బందికి ఏసీపీ సుందర్ వివరించారు. మాబ్ ఆపరేషన్ డ్రిల్ లో ఓ వైపు ప్లకార్డులు చేతపట్టిన ఆందోళనకారులు, అల్లరి మూకలు మరోవైపు వారిని ఎదుర్కొనేందుకు సిద్ధమైన పోలీసులు జన సమూహాలను కంట్రోల్ చేసేందుకు మొదటగా హెచ్చరికలు వినకపోతే మెజిస్ట్రేట్ అనుమతి, ఉన్నతాధికారుల అనుమతితో భాష్పవాయువు ప్రయోగించడం, ఆ తర్వాత ఫైర్ డిపార్ట్మెంట్ వారితో వాటర్ కెనాన్ ప్రయోగించడం, ఉద్రిక్త పరిస్థితుల్లో తనను తాను రక్షించుకుంటూ లాఠీ ఛార్జీ చేపట్టడం, ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్ చేయడం అప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోతే ఫైరింగ్ చేయడం వంటి వాటిపై మాక్ డ్రిల్ నిర్వహించారు.ఆర్ఐ దామోదర్, మల్లేశం, సంపత్ అర్మడ్ సిబ్బంది డెమో ప్రదర్శన చేపించి ఆ తరువాత గోదావరిఖని, పెద్దపల్లి సబ్ డివిజన్ సివిల్ సిబ్బందితో ప్రాక్టిస్ చేపించడం జరిగింది. మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశం శాంతి భద్రతలకు విఘాతం కలిగినప్పుడు, ఘర్షణలు తలెత్తినప్పుడు శాంతిభద్రతలను పరిరక్షించడానికి పోలీస్ శాఖ ఎలా వ్యవహరిస్తుంది? ఘర్షణలకు పాల్పడిన వారిపై ఏవిధంగా చర్యలు తీసుకుంటారు? అనే దాని గురించి అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్ నిర్వహించినట్లు సుందర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమం గోదావరిఖని టూ టౌన్ సీఐ ఎన్.ప్రసాద్ రావు, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, సంపత్, గోదావరిఖని సబ్ డివిజన్ ఎస్ఐ లు, పెద్దపల్లి సబ్ డివిజన్ ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు అనిల్, పోచలింగం, ఏఆర్, సివిల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# మహనీయులపై ఉన్న ముసుగుల తొలగింపుకు జె ఎ సి నాయకుల సమావేశం

**సూర్య, తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ లోని తాపాలా లక్ష్మి నృసిహాస్వామి ఆలయ ఆవరణలో శనివారం వివిధ పార్టీలకు సంబందించిన అధ్యక్షులతో, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది.వారు మాట్లాడుతూ ఈనెల 26 న తిమ్మాపూర్ మండలంలోని అన్నీ పార్టీలకు సంబందించిన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహిస్తున్నట్లు సమావేశంలో సమన్వయ కమిటీ నాయకులు తీర్మానం చేసారు. తిమ్మాపూర్ మండల పోలీస్ స్టేషన్ పక్కన ఉన్నటువంటి బస్ స్టేషన్ ఆవరణలో నెలకొల్పిన బాబా సాహెబ్ అంబేద్కర్, జగ్జీవన్ రాం విగ్రహాల పై ఉన్న ముసుగులను తొలగించాలని భవిష్యత్ కార్యాచరణ రూపొందించుటకు మహాత్మానగర్ లోని తాపాల నృసింహస్వామి ఆలయ ఆవరణలో వివిధ పార్టీలకు సంబందించిన అధ్యక్షులతో, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. మహనీయులపై ఉన్నటువంటి ముసుగుల తొలగింపు విషయంలో జరుగుతున్న నిర్లక్ష్యం విషయం లో ఐక్య కార్యాచరణ కమిటీ (JAC) ని ఏర్పాటు చేసుకొని, ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ద్వారా కార్యాచరణ ను రూపొందించుకొనుటకు నవంబర్ 26 న తిమ్మాపూర్ లోని అంబేద్కర్ భవనం లో జరిగే ముఖ్యమైన సమావేశానికి అన్నీ పార్టీలకు సంబందించిన అధ్యక్షులు,ముఖ్య నాయకులు,ప్రజాసంఘాల నాయకులు,తాజా మాజీ ప్రతినిధులు, ప్రజాస్వామ్య వాదులు,మేదావులు తప్పకుండా హాజరు కావాలని సమన్వయ కమిటీ ప్రతినిధులు కోరారు. ఈ సమావేశం లో సీపీఎం నియోజకవర్గ కార్యదర్శి మాతంగి శంకర్,బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వంతడ్పుల సంపత్,కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సముద్రాల లక్ష్మణ్,మాజీ సర్పంచ్ వడ్లూరి శంకర్,సీపీఐ జిల్లా నాయకులు గంగిపెల్లి శంకర్,ఆత్మ కమిటీ మాజీ సభ్యులు పాశం అశోక్ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఖమ్మం కృష్ణ,బిఆర్ఎస్ బోయిని తిరుపతి,నాయకులు సంగుపట్ల మల్లేశం,బీజేపీ నాయకులు ఎల్కపల్లి స్వామి, కాంగ్రెస్ నాయకులు ఉప్పులేటి రాజు,మాతంగి రాజయ్య, అలవాల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# పురాతన ఈద్గాను పరిశీలించిన వక్ఫ్ బోర్డు స్పెషల్ టీం అధికారులు..

## - ఎంఐఎం నాయకులు

**సూర్య కరీంనగర్ టౌన్**



నగరంలోని కళాభారతి పక్కనగల, వన్ టౌన్ ఎదురుగా ఉన్న పురాతన ఈద్గాను హైదరాబాద్ నుంచి వచ్చిన వక్ఫ్ బోర్డ్ టాస్క్ ఫోర్స్ అధికారుల బృందం సభ్యులు, ఎంఐఎం నాయకులతో కలిసి శనివారం సందర్శించారు. ఇమయం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ జరిగిన అంశాన్ని ఎంఐఎం పార్టీ అధినేత హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ కి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ తో..గులాం అహ్మద్ ఫోన్లో మాట్లాడి జరిగిన అంశాన్ని ఆయన దృష్టికి సైతం తీసుకువెళ్లారు. గురువారం రాత్రి మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం అధికారుల నిర్లక్ష్యంతో ఈద్గాను ఆనుకొని తవ్విన కందకాన్ని క్షేత్రస్థాయిలో పర్యటించి.. వక్ఫ్ బోర్డ్ అధికారులు పరిశీలించారు. మున్సిపల్ అధికారులు తవ్విన కందకంతో ఈద్గాకు నష్టం వాటిలిందని, పునాది రాళ్లు బయటపడ్డాయని, రెండు మూడు చోట్ల పెద్ద పగుళ్లు వచ్చాయని అంచనా వేశారు. ఈద్గాకు చేయాల్సిన మరమ్మతులను ఎంఐఎం నాయకులు బోర్డు అధికారులకు పలు సూచనలు చేశారు. ఎంఐఎం నాయకుల విజ్ఞప్తి మేరకు, ఈద్గాకు జరిగిన నష్టాన్ని పూడ్చేందుకు చేయాల్సిన మరమ్మత్తులపై నివేదికను బోర్డు చైర్మన్ కు సీఈఓ కు అధికారులు నివేదిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, వక్ఫ్ బోర్డు టాస్క్ ఫోర్స్ అధికారులు ఇబ్రహీం, అసిఫ్ అలీ ఖాన్, జమీరోద్దీన్, జిల్లా సిబ్బంది ఫహాద్ అర్షద్, షాకిర్ పాల్గొన్నారు.

# జే.ఎన్.టీ.యూ లో ప్రశాంతంగా నర్సింగ్ పరీక్షలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్ర మెడికల్ అండ్ హెల్త్ సర్వీసు రిక్రూట్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన నర్సింగ్ అధికారి పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఉదయం జరిగిన పరీక్షలో 150 మందికి 9 మంది గైర్హాజరు కాగా 141 మంది హజరైనారు. ఒకరు నిర్ణీత సమయానికి రాకపోవడంతో పరీక్ష వ్రాయడానికి అనుమతించలేదు. మధ్యాహ్నం జరిగిన పరీక్షలో 150 మందిలో కేవలం ఇద్దరు గైర్హాజరు కాగా, 148 మంది హజరైనట్టు ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధరెడ్డి తెలిపారు. రామగిరి ఎస్ఐ పెట్టం. చంద్రకుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బండోబస్తు నిర్వహించారు.



# వృద్ధుల కోసం మేమున్నామంటూ కదిలిన వివేకానంద విద్యానికేతన్ విద్యార్థులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఆ చిన్నారులు చదువుతున్న పాఠశాల విలువలకు ప్రాణం పోసింది.మదిలో మంచి ఆలోచన, మనకున్న దాంట్లో కొంతైనా సాయం చేసి సంతోషాన్ని పంచుదామని, వృద్ధుల కళ్ళలో కాసింత ఆనందాన్ని నింపుదామనుకున్నారు చిన్నారులు.వివరాల్లోకి వెళితే భగత్ నగర్ వివేకానంద విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులంతా కలిసి వారి ఇంటి వద్ద నుండి ప్రతి ఒక్కరు "పిడికెడు బియ్యం" అందుబాటులో ఉన్న కూరగాయలు , నిత్యవసరాలు సమకూర్చుకొని ఒకపూట భోజనం స్వయంగా వారే వంట చేసి ప్రభుత్వ వృద్ధాశ్రమానికి వెళ్లి వారికి ఒక పూట భోజనంతో వారి కడుపు నింపారు. విద్యార్థులు అక్కడి వృద్ధులను కలిసి వారి అనుభవాలను తెలుసుకొని భావోద్వేగానికి గురైనారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యా సంస్థల చైర్మన్ కొమురయ్య సౌగాని గారు మాట్లాడుతూ ఇక్కడ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు పాఠ్యాంశాల బోధనతో పాటు, ఉన్నతమైన మానవతా విలువల కోసం ప్రత్యేక ప్రణాళికతో సమాజంతో మమేకమయ్యే కార్యక్రమాలలో భాగంగా ఈరోజు "పిడికెడు బియ్యం" కార్యక్రమం చేపట్టామన్నారు. విలువలు అంతరించిపోతున్న నేటి కాలంలో బాల్యం నుండే చిన్నారులలో సేవా దృక్పథాన్ని కలిగించేలా సమాజానికి బాధ్యతాయుత పౌరులను అందించడానికి విద్యా సంస్థ జిల్లాలోనే వినూత్న కార్యక్రమాలతో ముందుకు సాగుతుందన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మిథున్ జే మిస్త్రి,వైస్ ప్రిన్సిపాల్ సాగర్ , ఏ వో తుంగాని సంపత్ ఉపాధ్యాయులు బి శ్రీనివాస్, రుబీనా మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# జనగణనలో కులగణన చేయాలి.

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జనగణనలో కులగణన చేపట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా ఇంచార్జి ఆది మల్లేశం, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని కోరారు. చట్ట సభల్లో బిసి రిజర్వేషన్లను 50 శాతంకు పెంచాలని, పార్లమెంటులో తక్షణమే బీసీ బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. ఈనెల 25 న హైదారాబాద్ రవీంద్రభారతిలో జరగనున్న బిసిల సమరభేరికి జిల్లా నుండి అన్ని వర్గాల బీసీలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు. అనంతరం సమరభేరి పోస్టర్లు ఆవిష్కరిం చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీమాన్, మహిళ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సరోజ సత్యనారాయణ, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు నోమూరి శ్రీధర్ రావు, బీసీ సంఘం నాయకులు ఆకుల స్వామి వివేక్ పటేల్, భూషణ వేణి రమేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం ప్రసాద్, మేడగోని శ్రీనివాస్ గౌడ్ , వేల్పుల మల్లికార్జునరావు, ఇల్లందుల అంజిబాబు, తూముల శ్రీనివాస్, కంకటి శ్రీనివాస్, మంద భాస్కర్, బొద్దుల అరుణ, శైలజ, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# బాలికలు న్యాయ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## - జూనియర్ సివిల్ జడ్జ్ అలేఖ్య

**సూర్య, వీణవంక**

బాలికలు న్యాయ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జ్ అలేఖ్య తెలిపారు. వీణవంక మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో శనివారం హుజురాబాద్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా జూనియర్ సివిల్ జడ్జ్ పి. అలేఖ్య, అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ జి. స్వాతి, ఫస్ట్ అడిషనల్ జూనియర్ కం జడ్జ్ పద్మ సాయి లు ముఖ్య అతిథిగా హాజరై, బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో బాలికలకు న్యాయ చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే, రక్షణ సహాయానికై 100 నంబర్ కు సంప్రదించాలని, బాలికలు ఎప్పుడు ధైర్యంగా ఉండాలని, ఉచిత న్యాయ సలహా కేంద్రాన్ని వినియోగించుకోవాలని, పేద నిరుపేద వారికోసం ఉచిత లీగల్ సెల్ పనిచేస్తుందని, సమాజంలో జరుగుతున్న దురాగతాలను, అత్యాచారాలను అరికట్టడానికి, మహిళలు ధైర్యసహసాలతో న్యాయ చట్టాల సహాయంతో నిందితులను కోర్టులకు పట్టించాలని, వివాహానికి కనీస వయసు అమ్మాయిలకు 18, అబ్బాయిలకు 21 సంవత్సరాలు ఉండాలని, ఫోక్సో చట్టంపై, మహిళలు సమాజంలో హింసకు గురైతే, భర్త వేధింపులకు గురైతే, భర్త నుండి రావలసిన భరణాన్ని, అలాగే వృద్ధ దంపతులు తమ పిల్లల చేత వేధింపులకు గురైనట్లయితే, చట్టరీత్యా వారికి రావలసిన ఆస్తిని తిరిగి పొందవచ్చునని, వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, మైనర్ డ్రైవింగ్ వల్ల జరగబోయే ప్రమాదాలను నివారించాలని, డ్రగ్స్ కు బానిసలు కావద్దని, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నత స్థాయిలో నిలవాలని, బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై సవివరంగా వివరించారు. ఈ అవగాహన సదస్సులో అడ్వకేట్ వై. అరుణ్ కుమార్, లోక్ ఆదాలత్ మెంబర్ తిరుపతి, భాను కిరణ్, న్యాయవాదులు, లీగల్ అడ్వైజర్ వెంకన్న, శైలజ, స్పెషల్ ఆఫీసర్ సునీత, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రియాంక గాంధీ విజయంతో కాంగ్రెస్ కు పునర్ వైభవం

## - వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



వాయనాడ్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగిన కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ అఖండ మెజార్టీతో విజయం సాధించడంతో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం రాబోతున్నదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ప్రియాంక గాంధీ భారీ విజయం వైపుగా దూసుకెళ్తున్నందుకు ఆమెకు రాజేందర్ రావు ప్రత్యేక అభినందనలు తెలిపారు.శనివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ జార?ండ్ రాష్ట్రంలో రెండోసారి ఇండియా కూటమి అధికారంలోకి రావడం హర్షనీయమని పేర్కొన్నారు. అక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేసి ఇండియా కూటమిని గెలిపించారని తెలిపారు. ఇండియా కుటుంబంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్మి ఓట్లు వేశారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ కరిష్మా వల్లే జార?ండ్లో ఇండియా కూటమి విజయం సాధించిందని పేర్కొన్నారు.మహారాష్ట్ర ఎన్నికల్లో ఓటమిని అంగీకరిస్తున్నామని, మహారాష్ట్రలో లాడ్లీ బెహనాతో పాటూ అన్నీ స్కీమ్ లు తూచ్ అనకుండా తూచా తప్పకుండా అమలు చేయాలని ఎన్డీఏ పక్షాలను కోరారు. కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి ఓటమికి గల కారణాలపై సమీక్షించుకుంటామని పేర్కొ న్నారు. గ్రౌండ్ లెవెల్ లో మరింత కష్టపడి పనిచేసి తిరిగి మహారాష్ట్రలో ప్రజల ఆమోదం పొందుతామని ధీమా వ్యక్తం చేశారు.ఆదానీ అవినీతి వ్యవహారాల వల్ల అంతర్జాతీయంగా దేశానికే చెడ్డ పేరు వస్తుందని, ఆదానీని ప్రధాని వెనకేసుకు రావడం సరైంది కాదని పేర్కొన్నారు. దీనిపై గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పిస్తుందని, తద్వారా కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగడుతామని రాజేందర్ రావు పేర్కొన్నారు.

